


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 210 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు ఆదివారం 5 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :210 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE SUN 5 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి

- కేంద్ర మంత్రి కుమారస్వామికి అండగా ఉండాలని లోకేశ్ పిలుపు
- విశాఖ ఉక్కును కాపాడింది ఆయనేనని ప్రశంస
- కర్ణాటకలో సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏపీ మంత్రి
- రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కుశా ఖ మంత్రి హెచ్.డి. కుమార స్వామికి మనమందరం అండగా నిలవాలని ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కుమారస్వామి కాపాడారని, ఆయన కేంద్ర మంత్రిగా ఉండటం మన అదృష్టమని లోకేశ్ అన్నారు. కుమారస్వామికి

మిగతా 2లో




## అమరావతి పనుల్లో వేగం పెంచండి..
# గడువులో రాజీ లేదు

- రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష
- రూ.57,821 కోట్లతో పనులు... వేగం పెంచాలని అధికారులకు సీఎం ఆదేశం
- గడువు విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- ఇది కాంట్రాక్ట్ కాదు, చరిత్రలో భాగస్వామ్యం అవుతున్నారన్న సీఎం
- మానవ వనరులను పెంచుకోవాలని నిర్మాణ సంస్థలకు కీలక సూచన

పెన్ పవర్ డెస్క్:అమరావతి రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం రాజధాని నిర్మాణ పనులపై మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాజధానిలో వివిధ దశల్లో ఉన్న రూ.57,821 కోట్ల విలువైన పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ మౌలిక వసతులతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణంపై చర్చించారు. గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన పనులను తిరిగి ప్రారంభించే క్రమంలో ఎదురైన సవాళ్లను, పెరిగిన

మిగతా 2లో



## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...

### బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్

- నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసిన ఈసీ
- రెండు రోజుల క్రితం అమిత్ షా రోడ్ షోలో ఉద్రిక్తత
- బీజేపీ ఫిర్యాదు నేపథ్యంలో చర్యలు తీసుకున్న ఈసీ

మిగతా 2లో



## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

- కేరళలో ఎన్నికల ప్రచారం
- ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ప్రధాని మోదీ
- సినిమాలపై కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపణ
- 'ది కేరళ స్టోరీ', 'కశ్మీర్ ఫైల్స్', 'ధురంధర్' చిత్రాల ప్రస్తావన
- సీఏఏ, యూసీసీలపై కూడా అబద్ధాలు వ్యాప్తి చేశారని విమర్శ

మిగతా 2లో

## వైసీపీ దృష్టిలో అమరావతి శాసన రాజధాని మాత్రమే



- అమరావతిపై వైసీపీ వైఖరిని స్పష్టం చేసిన బొత్స
- అమరావతి కోసం రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్న
- అమరావతిని వేగంగా పూర్తి చేయకపోతే ప్రత్యామ్నాయాల గురించి ఆలోచిస్తామని హెచ్చరిక

మిగతా 2లో


# గీత దాటితే సస్పెన్షన్ తప్పదు

## ఎమ్మెల్యే అరవిందబాబుపై చంద్రబాబు సీరియస్

- పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో అరవిందబాబు రచ్చ
- తాను సిఫారసు చేసిన వ్యక్తిని జిల్లా పోలీస్ సెల్ న్యాయ సలహాదారుగా ఎందుకు ఆమోదించలేదని ప్రశ్న
- ఎస్పీ వివరణ ఇచ్చినా తగ్గని అరవిందబాబు
- క్రమశిక్షణ ఉల్లంఘిస్తే సస్పెండ్ చేస్తానన్న చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే... నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబు పల్నాడు ఎస్పీ కార్యాలయంలో దాదాపు 10 గంటల పాటు బైఠాయించడం వివాదానికి కేంద్రబిందువైంది. జిల్లా పోలీస్ సెల్ న్యాయ సలహాదారుగా తాను సిఫారసు చేసిన రామినేని ప్రసాద్ పేరును ఎందుకు ఆమోదించలేదని ఎస్పీ బి.కృష్ణారావును అరవిందబాబు నిలదీశారు. ఎస్పీ వివరణ ఇచ్చినా వినకుండా, నియామక ఉత్తర్వుల కాపీ చేతికి వచ్చేవరకు కదిలేది లేదని ఎస్పీ ఛాంబర్‌లోనే కూర్చున్నారు.

మిగతా 2లో





## అమరావతి అంటే అప్పు కాదు...
## 5 కోట్ల ఆంధ్రులకు అక్షయపాత్ర

- భూకబ్జాలు, అవినీతికి వైసీపీనే బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శ
- రాజధానిపై వైసీపీ నేతలు గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపణ
- రుషికొండ, అమరావతి నిర్మాణ ఖర్చులపై చర్చకు రావాలని సవాల్
- పార్లమెంట్ చట్టంతో అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత లభించిందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:అమరావతి రాజధాని అప్పుల కుప్ప కాదని, అది 5 కోట్ల ఆంధ్రులకు అక్షయపాత్ర అని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అన్నారు. భూక బ్జాలు, అవినీతికి వైసీపీనే కేరాఫ్ అడ్రస్‌గా మారిందని

మిగతా 2లో

## బీఆర్ నాయుడిని తొలగించాలని రోజా, భూమన డిమాండ్

- టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు
- ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అపశ్రుతులు జరుగుతున్నాయన్న భూమన
- నాయుడుపై చర్యలు తీసుకోకపోవడం చంద్రబాబు చేతగానితనమన్న రోజా
- లడ్డూ విషయంలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలని సిట్ నివేదికలో తేలిందని వ్యాఖ్య




మిగతా 2లో

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది

### ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం

- హర్మూజ్ జలసంధిని మూసివేయవద్దని ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- 48 గంటల్లో నరకం చూపిస్తామని, 20 రెట్ల బలంతో దాడి చేస్తామని స్పష్టీకరణ
- ప్రపంచ చమురు సరఫరాపై ప్రభావంతో పెరుగుతున్న గ్యాస్ ధరలు
- అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో తాజా పరిణామాలు



పెన్ పవర్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని మూసివేసే ప్రయత్నం చేస్తే కేవలం 48 గంటల్లో ప్రళయం తప్పదని, నరకం చూపిస్తామని అల్టిమేటం ఇచ్చారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు.ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి ద్వారా సరఫరాను అడ్డుకుంటే, అమెరికా 20 రెట్లు ఎక్కువ బలంతో ప్రతిదాడి చేస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇప్పటికే ఇరాన్ చర్యల

మిగతా 2లో

## ఇరాన్‌పై ఆగని దాడులు..

### శాశ్వత పరిష్కారం కావాలన్న అబ్బాస్ అరాఘ్చీ

- యుద్ధానికి శాశ్వత ముగింపు కావాలన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- చర్చలకు నిరాకరించినట్టు వస్తున్న వార్తలను ఖండన
- టెహ్రాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు
- ఇరాన్ పెట్రోకెమికల్ కంపెనీలపై దాడిలో పలువురికి గాయాలు
- రెండు అమెరికా యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:అమెరికాతో చర్చలకు ఇరాన్ నిరాకరించిందంటూ వస్తున్న వార్తలను ఆ దేశం ఖండించింది. చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని, అయితే తమపై బలవంతంగా రుద్దిన ఈ యుద్ధానికి శాశ్వత ముగింపు పలకడమే తమ ప్రధాన

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# రాహుల్ గౌరవంగా తప్పుకోవడమే మంచిదా!?

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష సభ్యుడు రాహుల్‌గాంధీ.. గౌరవంగా పార్టీ పదవుల నుంచి తప్పు కోవడమే మంచిదా? ఆయన మౌనంగా ఉండడమే బెటరా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. దాదాపు మూడు ఎన్నికలుగా పార్టీని గెలిపించుకోలేక పోతున్న వైనంతోపాటు.. ఆయన వ్యవహరిస్తున్న తీరు కూడా.. పార్టీలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా కేంద్రంలోని బీజేపీని టార్గెట్ చేసే విషయంలోనూ ఆయన వెనుకబడుతున్నారు.ఈ పరిణామాలు.. పార్టీలో తీవ్ర అసంతృప్తికి, వ్యతిరేక ధోరణికి కూడా దారితీస్తున్నాయి. రాహుల్‌పై గత కొన్నాళ్లుగా సీనియర్లు అసంతృప్తితోనే ఉన్నారు. పార్టీ కాదన్నా.. ఔనన్నా ఇది నిజం. ప్రస్తుత ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఈఅసంతృప్తి పరోక్షంగా పార్టీని దెబ్బతీసేలా వ్యవహరించేలా చేస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కనీస పరువు నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ అల్లాడుతోంది. ఈ క్రమంలో నాయకులు కూడా ఐక్యంగా ఉండాలి.కానీ, దీనికి భిన్నమైన వైఖరితో సీనియర్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల వేళ పనిగట్టుకుని పొరుగు పార్టీ బీజేపీని భుజాన మోస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీని పరోక్షంగా ఆకాశానికి ఎత్తేస్తున్నారు. పశ్చిమాసి యాలో నెలకొన్న యుద్ధం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదని.. ముఖ్యంగా అమెరికా కనుసన్నల్లో మోడీ పాలన సాగిస్తున్నారని.. రాహుల్‌గాంధీ పార్లమెంటులోనూ బయట కూడా విమర్శలు గుప్పిస్తున్నారు.అయితే.. దీనికి భిన్నంగా పార్టీ సీనియర్లు పలువురు... మోడీని మెచ్చుకుంటున్నారు. మోడీ చాలా స్థితః ప్రజ్ఞతతో వ్యవహరిస్తున్నారని.. అందుకే ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా.. భారత్‌లో మాత్రం దానికి భిన్నంగా చమురు, గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవని.. బీజేపీ నాయకుల కంటే కూడా.. ఎక్కువగా కాంగ్రెస్ సీనియర్లు ఎక్స్ వేదికగా మోడీని కొనియాడేస్తున్నారు. ఈ ప్రభావం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై పడే అవకాశం కనిపిస్తోంది.

**రాహుల్‌పైనే రచ్చ!**

అయితే.. ఈ కారణాల నేపథ్యంలో రాహుల్ ఎందుకు మౌనంగా ఉండాలన్నది ప్రశ్న. ఎందుకంటే.. సీని యర్లకు, రాహుల్ గాంధీకి మధ్య భారీ గ్యాప్ పెరుగుతోంది. ఇది ఎన్నికల వేళ మరింత ఎక్కువగా ఉంటోం ది. కేవలం రాహుల్‌పై ఉన్న అక్కసుతోనే.. సీనియర్లు యూటర్న్ తీసుకుంటున్నారన్నది వాస్తవం. అందుకే మరికొందరు నాయకులు రాహుల్ గౌరవంగా తప్పుకోకపోతే.. పార్టీ మరింతగా నష్టపోతుందని వ్యాఖ్యానిస్తున్నారు.

## అమరావతి పనుల్లో వేగం పెంచండి..

# గడువులో రాజీ లేదు

- మొదటి పేజి తరువాయి

నిర్మాణ వ్యయాన్ని అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులు అప్పగించిన తీరును అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం రాజధానిలో 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనిచేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడు తూ... "రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ కాదు. ఈ బృహత్కార్యంలో పాలుపంచుకుంటున్న మీరంతా చరిత్రలో భాగస్వాములు అవుతున్నారు. ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉండొచ్చు, కానీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు" అని అన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి 'ఫ్యూచర్ సిటీ'గా నిర్మించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని క్షేత్రస్థాయిలో సాకారం చేయాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదేనని స్పష్టం చేశారు. ప్రతి నిర్మాణ సంస్థ నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు, నెలవారీ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. ఎంత మంది కార్మికులు, ఎంత యంత్ర సామగ్రి అవసరం, ప్రస్తుతం ఎంత వాడుతున్నారనే వివరాలను ఆరా తీశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పూర్తి చేయాల్సిన పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యత, వ్యయ నియంత్రణ, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక టెక్నాలజీ వినియోగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పనుల పూర్తి కోసం అవసరమైతే మానవ వనరులను పెంచుకోవాలని, ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## వైసీపీ దృష్టిలో అమరావతి శాసన రాజధాని మాత్రమే

అమరావతి రాజధాని విషయంలో వైసీపీ వైఖరిని బొత్స సత్యనారాయణ మరోసారి స్పష్టం చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపినప్పటికీ... వైసీపీ మాత్రం తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. తాజాగా బొత్స మాట్లాడుతూ... అమరావతి తమకు కేవలం శాసన రాజధాని మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తద్వారా 'మూడు రాజధానుల' విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. కేవలం అమరావతి కోసమే రూ. 1.10 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. ఇంత భారీ మొత్తాన్ని ఒకే చోట వెచ్చించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము అమరావతికి వ్యతిరేకం కాదని, కేవలం రాజధాని అభివృద్ధి పేరుతో జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. అమరావతి ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం వేగంగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో తాము ప్రత్యామ్నాయ మార్గాల గురించి ఆలోచించాల్సి ఉంటుందని హెచ్చరించారు.గత వైసీపీ ప్రభుత్వం వికేంద్రీకరణ పేరుతో అమరావతి,

విశాఖపట్నం, కర్నూలులను మూడు రాజధానులుగా ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మించేందుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత సాధించడంతో పాటు, పనులను వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో బొత్స చేసిన వ్యాఖ్యలు వైసీపీ తన పాత వైఖరికే కట్టుబడి ఉందనే సంకేతాలను ఇస్తున్నాయి.

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది

- మొదటి పేజి తరువాయి

వల్ల హర్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరిగాయి."ఇక ఆలస్యం కాకముందే ఓ ఒప్పందానికి రండి" అంటూ ట్రంప్ ఇరాన్‌కు సూచించారు. యుద్ధం నాలుగో వారానికి చేరిన నేపథ్యంలో, అవసరమైతే ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లపై కూడా దాడి చేస్తామని ట్రంప్ గతంలో బెదిరించారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికా తీసుకోదని, చమురు అవసరమైన దేశాలు తమ నౌకలను తామే రక్షించుకోవాలని లేదా అమెరికా నుంచి చమురు కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ట్రంప్ హెచ్చరికలతో అంతర్జాతీయంగా

ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. యుద్ధం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న ఇరాన్ చమురు ఎగుమతులపై ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అమరావతి అంటే అప్పు కాదు... 5 కోట్ల ఆంధ్రులకు అక్షయపాత్ర

- మొదటి పేజి తరువాయి

ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్, వైసీపీ నేతల తీరును ఎండగట్టారు. తాడేపల్లి ప్యాలెస్ పెత్తందారుడి అవినీతిని కప్పిపుచ్చి, ఆ పాపాన్ని చంద్రబాబుకు అంటగట్టాలని సజ్జల రామకృష్ణారెడ్డి అండ్ కో ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

**రాజధానిపై వైసీపీలో గందరగోళం**

అమరావతి అంశాన్ని వైసీపీ నేతలు ఒక మ్యూజికల్ చైర్ గేమ్‌గా మార్చేశారని బుద్ధా వెంకన్న విమర్శించారు. ఒకవైపు సజ్జల రామకృష్ణారెడ్డి అమరావతి వద్దు అంటుంటే, మరోవైపు బొత్స సత్యనారాయణ రాజధానిని పూర్తి చేయాలని అంటారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి మూడు రాజధానులు, మెంటల్ గన్ అంటూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని, ఒక విధానమంటూ లేని పార్టీ వైసీపీ అని దుయ్యబట్టారు. అమరావతిపై విషం చిమ్మడం అంటే రాష్ట్ర యువత భవిష్యత్తుపై దాడి చేయడమేనని ఆయన హెచ్చరించారు.

**అమరావతి అప్పు కాదు.. రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్**

రాజధాని ఖర్చు ప్రజలపై పడుతుందంటూ సజ్జల చెబుతున్నది అతిపెద్ద డ్రామా అని వెంకన్న కొట్టిపారేశారు. "అమరావతి కోసం రైతులు ఇచ్చిన భూముల విలువ సుమారు రూ. 3 లక్షల కోట్లు. నాడు చంద్రబాబు హైదరాబాద్‌లో ఎకరం లక్ష రూపాయల భూమిని రూ. 150 కోట్లకు ఎలా చేర్చారో, అమరావతిని కూడా అదే స్థాయి గ్రోత్ ఇంజిన్‌గా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడి మిగులు భూముల ద్వారా వచ్చే నిధులతో రాజధానిని నిర్మించడమే కాకుండా, రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేయవచ్చు. ప్రభుత్వ నిధులతో పనిలేకుండా సంపద సృష్టించే మ్యాజిక్ అమరావతి సొంతం" అని ఆయన వివరించారు.

**భూకబ్జాలపై మాట్లాడేందుకు వైసీపీకు అర్హత లేదు**

భూముల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నేతలకు లేదని బుద్ధా వెంకన్న అన్నారు. చంద్రబాబు 500 ఎకరాలతో ఐటీ రంగాన్ని తెచ్చి 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే, జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 5.30 లక్షల ఎకరాల భూములను కబ్జా చేసి ఒక్క ఉద్యోగమైనా ఇవ్వలేదని ఆరోపించారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములు 8,000 ఎకరాలు, ఇడుపులపాయలో 600 ఎకరాల అసైన్డ్ భూములు, కడప, స్వర్ణముఖి ఫారెస్ట్ భూములను వైకాపా నేతలు కబ్జా చేశారని ఆయన ఆరోపణలు చేశారు. కబ్జా సంస్కృతి వైసీపీది అయితే, కల్పతరువు లాంటి అభివృద్ధి సంస్కృతి టీడీపీదని స్పష్టం చేశారు.

**నిర్మాణ ఖర్చులపై చర్చకు సిద్ధమా?**

జగన్ రెడ్డి తన విలాసం కోసం రుషికొండలో పర్యావరణాన్ని నాశనం చేసి, చదరపు అడుగుకు రూ.35,000 ఖర్చుతో రెండంతస్తుల

భవనం కట్టారని, అదే అమరావతిలో 50 అంతస్తుల భవనాన్ని చదరపు అడుగుకు కేవలం రూ.6,000తో నిర్మిస్తుంటే బురదజల్లుతారా అని ప్రశ్నించారు. రుషికొండ ప్యాలెస్, అమరావతి నిర్మాణ ఖర్చులపై చర్చకు వైకాపా నేతలు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు.

**రాజధానికి సంపూర్ణ చట్టబద్ధత**

ఇన్నాళ్లు రాజధానికి చట్టబద్ధత లేదని మాట్లాడటం వైసీపీ నేతల అవగాహనారాహిత్యానికి నిదర్శనమని వెంకన్న అన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులతో పాటు ఇప్పుడు పార్లమెంట్ చట్టం ద్వారా అమరావతికి సంపూర్ణ చట్టబద్ధత లభించిందని తెలిపారు. ఇది పెట్టుబడిదారుల్లో కొండంత విశ్వాసాన్ని నింపిందని, 175 నియోజకవర్గాల యువతకు కల్పతరువుగా మారుతుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టే జగన్‌కు రాజకీయాల్లో ఉండే అర్హత లేదని, చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం జరిగి తీరుతుందని బుద్ధా వెంకన్న ధీమా వ్యక్తం చేశారు.

## బీఆర్ నాయుడిని తొలగించాలని

# రోజా, భూమన డిమాండ్

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడును తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నేతలు నిరసనలు ఉద్ధృతం చేశారు. అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రత్యేక పూజలు నిర్వహించి, కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తిరుమలలో అనేక వివాదాలు, అపశ్రుతులు చోటుచేసుకుంటున్నాయని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ నాయుడు వ్యవహారశైలి వల్ల కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని మండిపడ్డారు. ఆయనను చైర్మన్ పదవి నుంచి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను లక్ష్యంగా చేసుకుని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "బీఆర్ నాయుడుపై చర్యలు తీసుకోలేకపోవడం చంద్రబాబు చేతగానితనం. తమ వ్యక్తిగత విషయాలను ఎక్కడ బయటపెడతారో అని లోకేశ్, చంద్రబాబు భయపడుతున్నారా?" అని ప్రశ్నించారు. "లడ్డూ నెయ్యి విషయంలో ఏమీ లేకపోయినా మెట్లు కడిగిన పవన్ కల్యాణ్... ఇప్పుడు బీఆర్ నాయుడు వ్యవహారంలో ఎలాంటి 'ప్రోక్షణ' చేస్తారు? దీనిపై ఎందుకు స్పందించడం లేదు?" అని నిలదీశారు. లడ్డూ విషయంలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలని సిట్ నివేదికలో తేలిందని... కాబట్టి చంద్రబాబు అలిపిరి వద్ద సాష్టాంగ నమస్కారం చేసి హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం, ఘర్షణ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. రెండు రోజుల క్రితం అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లోని భవానీపూర్‌లో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.దీనితో బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని కోరింది. ఆయన నివేదిక సమర్పించడంతో దాని ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యులను చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకున్నది. అధికారులు శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమయ్యారని పేర్కొంది.కాగా, భవానీపూర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. ఆమెపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సువేందు అధికారి బరిలోకి దిగారు. దీనితో ఈ నియోజకవర్గం కీలకంగా మారింది. ఇక్కడ మమతా బెనర్జీని ఓడించాలని బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్ష పార్టీలు 'ధురందర్', 'ది కేరళ స్టోరీ', 'ది కశ్మీర్ ఫైల్స్' వంటి సినిమాలతో పాటు పలు అంశాలపై ఉద్దేశపూర్వకంగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని ఆయన బహిరంగంగా ఆరోపించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఒక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. "కాంగ్రెస్, యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ పార్టీలు ప్రతి విషయంలోనూ అబద్ధాలు చెబుతాయి. అది వారి నైజంగా మారింది. దేశాన్ని తప్పుదోవ పట్టించడమే వారి స్వభావం" అని అన్నారు. సినిమాల విషయంలోనూ ప్రతిపక్షాలు ఇదే తీరును ప్రదర్శిస్తున్నాయని ఆయన విమర్శించారు. "అబద్ధాలు చెప్పడంలో వారు నిపుణులు. 'ది కేరళ స్టోరీ' వచ్చినప్పుడు అదంతా అబద్ధం అన్నారు. 'ది కశ్మీర్ ఫైల్స్' వచ్చినప్పుడు కూడా అదే మాట అన్నారు. ఇప్పుడు 'ధురందర్' సినిమా విషయంలోనూ అబద్ధమని ప్రచారం చేస్తున్నారు" అని ప్రధాని పేర్కొన్నారు. గతంలో సీఏఏ చట్టం తెచ్చినప్పుడు కూడా దేశవ్యాప్తంగా ఎన్నో అబద్ధాలు ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు ఆ చట్టం అమల్లోకి వచ్చినా దేశానికి ఎలాంటి నష్టం జరగలేదని మోదీ గుర్తుచేశారు. "యూసీసీ, ఎఫ్‌సీఆర్ఏ వంటి అంశాల్లోనూ వారు అవే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. గోవాలో దశాబ్దాలుగా యూసీసీ అమల్లో ఉంది. అబద్ధాలు వ్యాప్తి చేయడమే వారి వ్యాపారం" అని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురందర్', వివేక్ అగ్నిహోత్రి రూపొందించిన 'ది కశ్మీర్ ఫైల్స్', సుదీప్తో సేన్ డైరెక్ట్ చేసిన 'ది కేరళ స్టోరీ' చిత్రాలు వాటి కథావస్తువుల కారణంగా రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, కశ్మీరీ పండిట్ల వలస, కేరళ యువతుల ఉగ్రవాద రిక్రూట్‌మెంట్ వంటి అంశాలపై ఈ సినిమాలు తెరకెక్కాయి.

## ఆయనకు మనం ఎప్పుడూ అండగా ఉండాలి

- మొదటి పేజి తరువాయి

ఎప్పుడూ మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.కర్ణాటకలోని సింధనూరు హోసళ్లీ క్యాంపులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్‌ను శనివారం లోకేశ్ ప్రారంభించారు. కేంద్ర మంత్రి కుమారస్వామి, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని ఆయన కొనియాడారు. దేశం కోసం సైనికులు చేస్తున్న ప్రాణత్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

## గీత దాటితే సస్పెన్షన్ తప్పదు

- మొదటి పేజి తరువాయి

మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా ఎమ్మెల్యే తన పంతం వీడకపోవడం చర్చనీయాంశమైంది.

ఈ వ్యవహారంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ గౌరవాన్ని పణంగా పెట్టేది లేదు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే పునరాలోచన లేకుండా సస్పెండ్ చేస్తా. రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారా? లేక ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలనుకుంటున్నారా? మీరే తేల్చుకోవాలి" అంటూ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తేవడం, కార్యాలయాల్లో బైఠాయించడం వంటి చర్యలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తాయని, ఇలాంటి వాటిని భరించే ప్రసక్తే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఇరాన్‌పై ఆగని దాడులు.. శాశ్వత పరిష్కారం కావాలన్న అబ్బాస్ అరాఘ్చి

- మొదటి పేజి తరువాయి

లక్ష్యమని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చి శనివారం స్పష్టం చేశారు. అమెరికా మీడియా తమ వైఖరిని తప్పుగా చిత్రీకరిస్తోందని ఆయన ఆరోపించారు.పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్‌లో అమెరికా అధికారులతో జరిగే చర్చలకు ఇరాన్ హాజరుకావడం లేదని వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. ఈ కథనాన్ని ఖండిస్తూ అరాఘ్చి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో ఒక ప్రకటన విడుదల చేశారు. "చర్చల కోసం ఇస్లామాబాద్ వెళ్లడానికి మేము ఎప్పుడూ నిరాకరించలేదు. మధ్యవర్తిత్వ ప్రయత్నాల కోసం పాకిస్థాన్‌కు మేం కృతజ్ఞతలు తెలుపుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 28న టెహ్రాన్‌తో పాటు ఇతర ఇరాన్ నగరాలపై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఈ దాడుల్లో ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖొమైనీ మరణించారు. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్, మధ్యప్రాచ్యంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేస్తోంది."మాపై రుద్దిన ఈ చట్టవిరుద్ధమైన యుద్ధానికి శాశ్వతమైన, నిశ్చయాత్మకమైన ముగింపు పలికే నిబంధనలే మాకు ముఖ్యం" అని అరాఘ్చి తన ప్రకటనలో స్పష్టంగా పేర్కొన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ కన్నా, యుద్ధాన్ని పూర్తిగా ఆపే ఒప్పందంపైనే తమ దృష్టి ఉందని ఆయన పరోక్షంగా తేల్చిచెప్పారు.

పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

## ప్రజలకు మంచి జరగాలి -మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 4**

ప్రజలందరికీ అన్ని విధాల మేలు జరగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కోరారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలోని కాటూరి వారి పాలెం గ్రామంలో శనివారం నాడు జరిగిన బొడ్డు రాయి ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాగారెడ్డి తోపాటు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, నాయకులు తానికొండ వెంకట్రావు, రమేష్, సామంతపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించాలి

### -డ్రైనేజ్ క్లీనింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి -జిల్లా కలెక్టర్ రాజాబాబు





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం, ఏప్రిల్ 4**

ఒంగోలు కార్పోరేషన్ పరిధిలో డోర్ టు డోర్ చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించడంతో పాటు డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఒంగోలు కార్పోరేషన్ పరిధిలోని బొల్లినేనిపాలెం, కమ్మపాలెం తదితర ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ కమ్మపాలెం పరిధిలోని బొల్లినేనిపాలెంను సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడుతూ వారానికి ఎన్ని రోజులు ఇంటింటి చెత్త సేకరణ జరుగుచున్నది, చెత్త సేకరణకు శానిటేషన్ సిబ్బంది వస్తున్నారా లేదా, తడి చెత్త పొడి చెత్త వేరుచేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఒంగోలు నగరంలో పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలని, నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన శానిటేషన్ సిబ్బంది పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ముఖ్యంగా సైడు కాలువలలో పడిన చెత్తను ఎప్పటికప్పుడు తీసేలా మురుగునీరు నిల్వకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఒక కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వాడిన ప్లాస్టిక్ గ్లాసులు సైడుకాలువలో పడి ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, సంబంధిత వారిపై పెనాల్టీ విధించాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే సిసి కెమెరాలను ముఖ్య కూడళ్ళలో ఏర్పాటుచేసి పారిశుధ్య నిర్వహణ పై పర్యవేక్షణ చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్పోరేషన్ పరిధిలోని చెరువుకొమ్ముపాలెంను సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ సక్రంగా నిర్వహించడంతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అలాగే డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలని పంచాయతీ సెక్రటరి ని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, సౌత్ బైపాస్ జంక్షన్ను, రిమ్స్ వద్ద మెయిన్ రహదారి ప్రాంతాన్ని సందర్శించి పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్, శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఒంగోలు మున్సిపల్ కమీషనర్ శ్రీ వెంకటేశ్వర రావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యలో తిరుగులేని ప్రకాశం

### *జేఎన్‌టీయూ నుంచి రెండు గోల్డ్ మెడల్స్*





**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్) విద్యార్థులు జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ నిర్వహించిన 12వ కాన్వొకేషన్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు సాధించారు. ఈ విషయాన్ని కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్‌టీయూ కాకినాడ క్యాంపస్‌లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కాన్వొకేషన్‌లో కళాశాలకు చెందిన షేక్ కరిష్మా -- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కొర్రపాటి అపర్ణ -- సైబర్ సెక్యూరిటీ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా, యూనివర్సిటీ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ గౌరవాన్ని అందుకోవడం కళాశాలకు విశేష గౌరవంగా నిలిచింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల అచంచల కృషి, పట్టుదలతో పాటు కళాశాలలో అమలు చేస్తున్న నాణ్యమైన బోధన విధానాలు, పరిశోధన ప్రోత్సాహం, నిరంతర నాణ్యతాభివృద్ధి చర్యల సమ్మిళిత ఫలితమే ఈ విజయాలు అని పేర్కొన్నారు. అలాగే ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్ డా. షేక్ సురియా షిహబ్ తమ పరిశోధన వ్యాసాన్ని ప్రఖ్యాత టాంజ్ స్కోపస్ జర్నల్‌లో ప్రచురించడం కళాశాలలో పెరుగుతున్న అకడమిక్ ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. ఫ్యాకల్టీ అప్‌గ్రేడేషన్, నూతన బోధన విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ నాణ్యతా దృక్పథం, విద్యార్థుల కఠిన శ్రమ కలిసి ఈ బంగారు పతకాల విజయానికి దోహదపడ్డాయి" అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక, డా. విజయ శ్రీనివాస్ ఈ సందర్భంగా బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను, అలాగే వారి విజయానికి తోడ్పడిన అధ్యాపకులను అభినందిస్తూ, "ఇది మా విద్యార్థుల ప్రతిభకు మాత్రమే కాకుండా మా ఫ్యాకల్టీ నిబద్ధతకు కూడా ప్రతీక" అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, "విద్యార్థులు సాధించిన ఈ అద్భుత విజయాలు మా సంస్థకు గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించేందుకు విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తాము" అని తెలిపారు. విద్యార్థుల ఈ విశిష్ట విజయంపై కళాశాల మేనేజ్‌మెంట్, వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కంనీయంగా నెమలి గుండంలో

## తెప్పోత్సవం లో రంగడు ఇరువురు దేవేరులతో విహరించి కనువిందు





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

రాచర్ల మండలం జె. పుల్లల చెరువు సమీపంలో కొండకోనల్లో గుండ్లకమ్మ ఒడ్డున స్వయంగా వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి బ్రహ్మోత్సవం సందర్భంగా ఘనంగా శని వారం నాడు అంగరంగ వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి కుమారుడు దివ్యేష్ రెడ్డి పాల్గొని తెప్పోత్సవం లో ప్రత్యేక పూజలు నిర్వహించినారు అనంతరం గుండం లో తెప్పోత్సవం వేలాది మంది భక్తులు, ప్రజల ముందు కన్నుల పండుగగా ఎమ్మెల్యే భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్ప పై ఇరువురు దేవీరుల సహిత నెమలిగుండ్ల రంగనాయకుని తెప్ప పై అధిష్టింపచేసి నెమలి గుండం అలలపై విహరింప చేసి భక్తుల పునీతుల చేశారు. వేదపండితుల వేదఘోషల మధ్య స్వామి ఇరువురు దేవేరులతో గుండంలో విహారించారు. ఈవేడుక చూడముచ్చటగొలిపింది . తెప్ప పై రంగడి విహరిస్తుండగా గోవిందా నామస్మరణలు మిన్నుముట్టాయి. నలమల్ల గిరులు మార్మోగాయి లక్షలాదిమంది భక్తులు తెప్పోత్సవం ను తిలకించి భక్తిపారవశ్యంలో హారతులు ఇచ్చి సేవించుకున్నారు. ఈసందర్భంగా స్వామి వారి అగ్గి సేవ గగుర్పాటు కలిగించింది. స్వామి తెప్పోత్సవం లో ప్రసన్న వదనుడై భక్తులకు దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈఏడాది బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయని భక్తులు కొనియాడుతున్నారు. కాకుండా ఈఏడాది సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయని ఎంతో శోభను చేకూర్చాయని పలువురు ప్రశంసలు గుప్పిస్తున్నారు. ఆలవయ ప్రాంగణంలో లైటింగ్ అబ్బురపరిచిందని కోన విద్యుత్ దీపకాంతులల్తో వెలుగొందిందని అంటున్నారు. దేవతా మూర్తుల విద్యుత్ బారి కతౌట్లు మిరుమిట్లు కొలిప్ విద్యుత్ కాంతులు భేషుగ్గా ఉన్నాయని అంటున్నారు. వేలాది గాతరలి వచ్చిన భక్తులు, ప్రజలు గతంలో ఎప్పుడూ కూడా ఈ విధంగా స్వామి వారి కళ్యాణం, తెప్పోత్సవం చూడలేదు అని తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణం మహోత్సవం, తెప్పోత్సవం ఎంతో గొప్ప నిర్వహించిన వోలె ఉందని ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కార్యక్రమం

**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

పట్టణంలోని పెద్ద బజారు ఆనందం ఉన్న శ్రీ కోదండ రామాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ఎంతో వైభవంగా శ్రీ సీతారాముల ఎదుర్కోల కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాత్రి గజ వాహనంపై శ్రీరామచంద్రుడు ఊరేగుతూ మురారి శెట్టి స్వామి ఇంటి వద్దకు చేరుకున్నారు. శనివారం ఉదయం శ్రీ కోదండ రామాలయంలో నుంచి సీతమ్మ అమ్మవారిని రథం పై ఊరేగించుకుంటూ రామయ్య వద్దకు ఉభయ దాతలైన మురారిశెట్టి స్వామి కుటుంబ సభ్యులు, భక్తులు తీసుకుని వచ్చారు. టీటీడీ వేద పండితులు శ్రీమాన్ గుడివర్తి అనంత వెంకట దీక్షితులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అనిల్ స్వామి, పవన్ స్వామి ఎదుర్కోల కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఎదుర్కోల కార్యక్రమంలో గుంటూరు అగ్రహారానికి చెందిన గోగంటి అప్పలాచార్యులు వారు సీతారాముల గొప్పతనాన్ని గూర్చి చేసిన వ్యాఖ్యానం భక్తులను పరవశింపజేసింది. అనంతరం అక్కడి నుంచి ఊరేగింపుగా రామాలయానికి చేరుకొని స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీనివాసులు, ఉభయ దాత మురారిశెట్టి స్వామి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ విజయ సునీత





**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 4**

వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు ఎక్కడెక్కడ తలెత్తే అవకాశం ఉంది వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సాగర్ నీటి దగ్గరలో ఉన్న గ్రామాలను నీటితో నింపాలని తెలిపారు. చెడిపోయిన డీప్ బోర్ లను మరమ్మతులు చేయాలన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా తక్షణమే స్పందించాలని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూసీ సురేష్ బాబు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలుకూరు పాఠశాలలో ఘనంగా వార్షికోత్స వేడుకలు

**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

మోడల్ ప్రైమరీ స్కూల్ పలుకూరు పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట పాఠశాలలో ఉన్న సరస్వతి విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కాకుల సుధాకర రావు మాట్లాడుతూ గత సంవత్సరం 33 మందితో ఒకటి, రెండు తరగతులు ఉన్నటువంటి ఈ పాఠశాల పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ విద్యా సంవత్సరం ఒకటి నుండి ఐదు తరగతుల వరకు 90 మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం లో విద్యను అభ్యసిస్తున్నారని, తరగతి కి ఒక ఉపాధ్యాయుడు, బోధన అభ్యసన ప్రక్రియలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి స్మార్ట్ టీవీ,ప్రొజెక్టర్, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ సహాయంతో బోధించడం ద్వారా విద్యార్థులు సులువుగా నేర్చుకుంటున్నారని, గుణాత్మక విద్యను ఈ పాఠశాలలో అందిస్తున్నామని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిరంతర సమగ్ర మూల్యాంకనం చేయడం ద్వారా విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నామని తల్లిదండ్రులందరూ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి నాగ కుమార శర్మ మాట్లాడుతూ విశాలమైన తరగతి గదులు, అన్ని సౌకర్యాలతో కూడిన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ పాఠశాల90 మంది విద్యార్థులతో కళకళలాడుతూ ఉందని, విలువలతో కూడిన బోధన ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే సాధ్యమని ఈ పాఠశాలలో ఉన్నటువంటి ఐదుగురు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తూ కష్టపడి విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నారని ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని విద్యాభివృద్ధికి తోడ్పడాలని తల్లిదండ్రులను కోరారు. మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా , ఈ గ్రామ వాస్తవ్యుడిగా ,అధికారిగా ఈ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషకరమైన సన్నివేశమని ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలు రూపొందించిందని విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రతి విద్యార్థికి స్టూడెంట్ కిట్ ను అందించడం జరుగుతుందని, డొక్కా



సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం ద్వారా సన్నబియ్యంతో కూడిన పోషకాహారం అందిస్తున్నారని తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతి తల్లి ఖాతాలో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే 13000 జమ చేయడం జరుగుతుందని , ప్రతి సంవత్సరానికి రెండుసార్లు మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నామని ,మనబడి మన భవిష్యత్తు ద్వారా పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. కష్టపడే మనస్తత్వం గల ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో ఉన్నారని వారి సహకారంతో మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని తల్లిదండ్రులకు తెలుపడం జరిగింది. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ షోకతుల్లా మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ స్కూల్ పలుకూరు పాఠశాల లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండడం ద్వారా గుణాత్మక విద్య అందుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు నెలకోసారి జరిగే తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మీ బిడ్డల ప్రగతి తెలుసుకోవాలని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ వేముల నరేష్ కోరారు. సందర్భంగా పాఠశాల ప్రగతి రిపోర్టును ఉపాధ్యాయుడు పివి రమేష్ చదివి వినిపించారు. వార్షికోత్సవ సందర్భంగా పాఠశాలకు సన్నబియము,



వాటర్ గ్లాసులు బహుకరించిన సుశీల ,వెంకటరమణమ్మ బ్రహ్మయ్య లను మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు అనంతరం వివిధ తరగతుల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అలరించాయి. వివిధ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులు చే బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమా శ్రీనివాసులు ,గీత, గౌస్ ఉన్నిసా బేగం, దాతలు వేముల వెంకట్రావు, సింగమనేని బ్రహ్మయ్య, కూనం సుబ్బారెడ్డి, నూతలపాటి కొండయ్య, కోటయ్య గ్రామపెద్దలు యడ్లపల్లి నరసింహం, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి శ్రీనివాసరావు ,కిరణ్ విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడ్డం నవీన్‌ను పరామర్శించిన దివి శివరాం



**ఉలవపాడు పెన్ పవర్ ఏప్రిల్ 4**

మండలంలోని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం నవీన్ కు కిడ్నీలో రాళ్లు ఏర్పడడంతో ఒంగోలులోని వెంకటరమణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న నవీన్ ను కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం ఒంగోలులోని 60 అడుగుల రోడ్డులో గల నవీన్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆపరేషన్ జరిగిన విధానం మరియు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సూచించిన సలహాలు పాటించి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని నవీన్ కు తెలియజేశారు. శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్ చంద్ర , కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో - ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు తదితరులు ఉన్నారు.

## జూన్‌లో పెట్టుబడిదారుల సదస్సు

**జిల్లాస్థాయిలో నిర్వహణకు అధికార యంత్రాంగం చర్యలు**

**దిశా నిర్దేశం చేసిన కలెక్టర్**



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం ఏప్రిల్ 4:**

జిల్లాలో పారిశ్రామికీకరణను మరింత వేగవంతం చేసేలా అధికార యంత్రాంగం దృష్టి పెట్టింది. జూన్ నెలాఖరులో ఈ దిశగా పెట్టుబడిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది. దీనికోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ .పి. రాజాబాబు శనివారం ప్రకాశం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పరిశ్రమల స్థాపనకు జిల్లాలో అందుబాటులో ఉన్న భూములు, ఇతర వనరులను గుర్తించడంతోపాటు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలను పెట్టుబడిదారులకు వివరించేలా ఇప్పటినుంచే దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశ్రామిక అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణపై సెంచూరియన్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం చేసుకున్నందున ఈ సదస్సును విజయవంతం చేసేలా ఆ యూనివర్సిటీని కూడా సంప్రదించాలని చెప్పారు. వివిధ రంగాలలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్న పెట్టుబడిదారులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్, నెడ్ క్యాప్ అధికారులు పాల్గొన్నారు.

## పాత ప్లాస్టిక్ గోడౌన్‌లో అగ్నిప్రమాదం

**వేసవిలో అప్రమత్తంగా ఉండాలన్న ఫైర్ ఆఫీసర్**





**అద్దంకి ఆర్సి ఇన్చార్జ్ (పెన్ పవర్), ఏప్రిల్ 4**

గ్రామాలలో పనికిరాని పాత ప్లాస్టిక్ వస్తువులను సేకరించి నిల్వ ఉంచిన దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించి ఆస్తి నష్టం జరిగిన సంఘటన శనివారం కొరిశపాడు మండలం, మేదరమెట్ల గ్రామంలో జరిగింది. వివరాలలోకి వెళితే గ్రామానికి చెందిన షేక్. ఆలీబాబా గత కొన్ని దశాబ్దాలుగా పరిసర గ్రామాలలో పనికిరానిప్లాస్టిక్ వస్తువులను, గృహాలలో విరిగిన ప్లాస్టిక్ కుర్చీలు, బల్లలు వంటి వస్తువులను కొని ఫ్యాక్టరీలకు అమ్ము కొంటూ జీవనం సాగిస్తున్నాడు. ?ఈ నేపథ్యంలో శనివారం నాడు ఉదయం 11 గంటలకు అతని గోదాంలో అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాద వార్త తెలుసుకున్న అద్దంకి ఫైర్ స్టేషన్ అధికారి వెంకట్రావు తన సిబ్బందితో ప్రమాద స్థలానికి వచ్చి ,మంటలను అదుపులోకి తీసుకువచ్చి పెద్ద ప్రమాదాన్ని తప్పించారు. గూడెంలో సుమారు నాలుగు లక్షల విలువ గల ప్లాస్టిక్ వస్తువులు ఉంటే లక్ష ఇరవై వేల రూపాయల వరకు ఆస్తినష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఫైర్ ఆఫీసర్ వెంకట్రావు గ్రామస్తులకు సూచించారు.

## జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పై వైసిపి విష ప్రచారం

**-తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో వైసిపి విష ప్రచారం చేస్తోంది అనే స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ అర్థం తెలియని సన్నాసులు లాగా ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరగకుండా అడ్డుకోవడం, రాజకీయం చేయటమే జగన్మోహన్ రెడ్డి పని అని అన్నారు. సుమారు 290 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి జరిగింది అని,ఆధునిక మౌలిక వసతులన్నీ ఏర్పాటయ్యాయి కావున 1250 చేపల బోట్లను సురక్షితంగా నిలుపుకోవచ్చు అని అన్నారు. ప్రతి ఏటా 41 వేల టన్నుల చేపలు దిగుబడిచేసే అవకాశం ఉంది, తద్వారా 25 వేల మత్స్యకార కుటుంబాల జీవితాల్లో గొప్ప మార్పు వస్తుంది అని అన్నారు. జువ్వలదిన్నెలో అటానమస్ మారిటైం షిప్ యార్డ్ ఏర్పాటు కాబోతోంది, ఇది దేశంలోనే మొట్టమొదటిది అలాగే సిస్టమ్స్ డెవలప్మెంట్ సెంటర్ కూడా రాబోతోంది అని తెలిపారు. సముద్ర సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేసేందుకు 45 కోట్ల పెట్టుబడితో మరో 1000 మందికి ఉద్యోగాలు రాబోతున్నాయి అని తెలిపారు. జువ్వలదిన్నెలో ఇంత పెద్ద పరిశ్రమ వస్తుంటే వైసీపీకి కడుపుమంటగా ఉంది,వారి ఐదేళ్ల పాలనలో ఒక్క హార్బర్ నిర్మాణాన్ని పూర్తి చేయలేదు అని అన్నారు. ఒక్క పోర్టును కూడా వినియోగంలోకి తీసుకురాలేదు అని రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను తరిమేశారు అని అన్నారు. కియా ప్రతినిధుల్ని బెదిరించారు. అమరరాజా కంపెనీపై నిందలేసి తెలంగాణకు తరిమేశారు. లులూ భూములు లాక్కున్నారు అని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి,గూగుల్, ఆర్సెల్ మిట్టల్ లాంటి పెద్ద కంపెనీలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయి అని తెలిపారు. అయినా వైసీపీ నీచవిమర్శలు చేస్తోంది. ప్రజలు ఈ కుట్రలను గమనిస్తున్నారు. వారి బుద్ధి ఇకనైనా మారకపోతే, ఆ 11 సీట్లు కూడా రావని గుర్తుపెట్టుకోవాలి అని అన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ల పాలనలో కొమరోలు గ్రామపంచాయతీలు

**ఈనెల2వ తేదీతో ముగిసిన సర్పంచుల పదవీకాలం**




**కొమరోలు పెన్ పవర్, ఏప్రిల్ 4**

కొమరోలు మండలంలోని సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియడంతో గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2021 సంవత్సరం మార్చి నెలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి. అప్పట్లో ఎన్నికైన సర్పంచులు ఏప్రిల్ రెండవ తేదీన గ్రామ పంచాయతీల సర్పంచులుగా పదవి బాధ్యతలు స్వీకరించారు. కాగా అప్పట్లో ఎన్నికైన సర్పంచుల పదవీకాలం ఈ ఏడాది ఏప్రిల్ రెండవ తేదీతో ముగిసింది. దీనితో తిరిగి గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహించే వరకు గ్రామ పంచాయతీల పరిపాలన సౌలభ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొమరోలు మండలంలో 14 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వాటిల్లో అల్లినగరం, బ్రాహ్మణ పల్లె గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ గా కొమరోలు మండల అభివృద్ధి అధికారి పి రమేష్ బాబును నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. రెడ్డి చర్ల గ్రామపంచాయతీకి డిప్యూటీ ఎంపీడీవో జీవీఎంఎస్ ప్రసాదను స్పెషల్ ఆఫీసర్ గా నియమించారు. సూరవారిపల్లె, బాదినేని పల్లె గ్రామపంచాయతీలకు తాసిల్దార్ భాగ్యలక్ష్మిని, ఎడమ కళ్ళు గ్రామపంచాయతీకి వెటర్నరీ డాక్టర్ బి వినోద్ కుమార్ ను, స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. ముక్తాపురం గ్రామపంచాయతీకి ఎంఈఓ 1 కే వెంకటేశ్వర్లు ను, రాజుపాలెం గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా పంచాయతీరాజ్ ఏఈ జి.ఈరయ్యను, దద్దవాడ గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా ఆర్ అండ్ బి డిఈ ఏ రాంబాబును స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. తాటిచెర్ల గ్రామపంచాయతీకి ఆర్డబ్ల్యూఎస్ డీఈ నవ కిషోర్ ను, నల్లగుంట్ల గ్రామపంచాయతీకి డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్యను, పుల్లారెడ్డి పల్లె, చింతల పల్లె కొమరోలు గ్రామపంచాయతీలకు వ్యవసాయ అధికారిని రాజశ్రీని స్పెషల్ ఆఫీసర్లు గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తరలు జారీ చేశారు. దీనితో ఈనెల మూడవ తేదీ నుండి మండలంలోని గ్రామపంచాయతీలు స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనికి వచ్చాయి. సర్పంచుల ఐదు సంవత్సరాలు పదవీకాలంలో రెండు సంవత్సరాలపాటు కరోనా వ్యాప్తితో గడిచిపోయింది. మిగిలిన మూడు సంవత్సరాలలో ఒక సంవత్సరం వైసీపీ పాలనలో కొనసాగుగా, మిగిలిన రెండు సంవత్సరాలు కూటమి ప్రభుత్వం పాలనలో కాలం గడిచిపోయింది. సర్పంచుల పదవీకాలంలో రెండు సంవత్సరాల పాటు కరోనాతో చివరి రెండు సంవత్సరాలు ప్రభుత్వ మార్పుల కారణంగా, నిధుల కొరతతో గ్రామపంచాయతీ అభివృద్ధి ఆశించినంత మేర జరగలేదని ప్రజలు భావిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనైనా గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో పయనించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధించిన గోవిందారెడ్డికి సన్మానం

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 4**

జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా మార్కాపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో మండలంలోని కృష్ణంనాయునిపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 3వ తరగతి విద్యార్థి కె. గోవిందరెడ్డి అద్భుత ప్రతిభ కనబరచి మొదటి స్థానాన్ని సాధించిన సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గోవిందరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ రేష్మ, విద్యార్థి తల్లి ప్రభావతిని మండల విద్యాశాఖ అధికారి జె. ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలి

**టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు**




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 4**

గ్రామాలలో సర్పంచ్ ల పాలన కాలం ముగిసిందని ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక అధికారులను నియమించిందని, అధికారులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలోజరిగిన 2025-26 బడ్జెట్ అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో పలు శాఖల ద్వారా నిధులను కేటాయించిందని, నిరూపయోగం కాకుండా ప్రతి పైసాను గ్రామాల అభివృద్ధి కోసం ఖర్చు చేసేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. గ్రామ పరిపాలన ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా, గ్రామాలు అభివృద్ధి సాధించేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి యం వి,సత్యనారాయణ, నియోజకవర్గ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏసు మార్గం.. శాంతి మార్గం

**పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్**





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 4**

జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. శనివారం స్థానిక తెలుగు బాప్టిస్ట్ నగర్ చర్చి నుండి పూల సుబ్బయ్య కాలనీ హెర్మోన్ ప్రార్థన మందిరం వరకు రన్ ఫర్ జీసస్ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ నందిగం ఫ్రాంక్లిన్ ఎఫ్రాయిమ్, జిల్లా సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ పులుకూరి ఆంద్రూస్ రన్ ఫర్ జీసస్ కార్యక్రమమును జెండా ఊపి ప్రారంభించారు. రోడ్డు మార్గములో సువార్త పాటలు పాడుచు, మార్కాపురం లోని దోర్నాల సెంటర్, కోర్టు సెంటర్, ఏపీఎస్ ఆర్టీసీ దగ్గర ఉన్న అంబేడ్కర్ సెంటర్, జార్జ్ ఫార్మసీ కాలేజ్ సెంటర్, పూల సుబ్బయ్య కాలనీ లలో అసోసియేషన్ లోని దేవుని దాసుల ద్వారా యేసుక్రీస్తు యొక్క జననం, సిలువ త్యాగం, మరణము, పునరుద్ధానము ద్వారా సర్వ మానవాళి పాపములకు విమోచన, యేసుక్రీస్తును విశ్వసించుట ద్వారా నిత్యజీవము కలుగుతుందని సువార్త ప్రకటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ కె జాన్ అబ్రహాము , జాయింట్ సెక్రటరీ రావినూతల సుధాకర్ , జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ రెవరెండ్ ఓత్నీయేలు మోజస్ , దోర్నాల మండల పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుట్టి పాల్ స్పర్జన్ , అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పాస్టర్ మేడిపల్లి అశోక్ కుమార్, మార్కాపురం జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ లోని దేవుని దాసులు, క్రైస్తవ సంఘాల నుంచి అధిక సంఖ్యలో విశ్వాసులు, యవనస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, బి ఆర్ నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలి

## -మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన బి.ఆర్ నాయుడును తక్షణమే చైర్మన్ పదవి నుంచి తొలగించాలి -వైసీపీ నాయకుల డిమాండ్






**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 4:**
కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు తిరుమల పవిత్రతను కాపాడే దిశగా బి.ఆర్ నాయుడుని వెంటనే పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం పట్టణంలోని జనార్ధనస్వామి గుడిలో వేంచేసిన శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను వైఎస్ఆర్సిపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల పవిత్రత విషయములో చంద్రబాబు చేసిన చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదని ఉద్దేశపూర్వకంగానే తిరుమల పవిత్రతను మంటగలిపేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం లాంటి పవిత్రమైన క్షేత్రం పాలక మండల చైర్మన్ గా బి.ఆర్ నాయుడు ఉండి పరాయి మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన నీచుడిని చంద్రబాబు నాయుడు వెంటబెట్టుకుని తిరుగుతున్నారు అని అన్నారు. ఇలాంటి వాళ్లు ఆలయ పవిత్రత గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. బి. ఆర్ నాయుడుని చంద్రబాబు కాపాడడం హేయమైన చర్య అని విమర్శించారు. ఎన్ని విమర్శలు, ఆరోపణలు వచ్చినా కళంకితుడైన బి. ఆర్ నాయుడుని చంద్రబాబు వెనకేసుకు రావడం అత్యంత దారుణం. మహిళల జోలికొస్తే అదే చివరి రోజు అంటూ ప్రగల్బాలు పలికే చంద్రబాబుకు బి.ఆర్ నాయుడు వేరే మహిళతో తప్పుగా ప్రవర్తిస్తూ దొరికిన వీడియోలు కనపడలేదా అని అన్నారు. బి. ఆర్ నాయుడు వీడియోలు వైరల్ అయిన ఇన్ని రోజులు గడిచినా ఆయనపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు పైగా తిరుమలలో యధేచ్ఛగా దైవిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అపచారాలకు పాల్పడుతున్నారు. నిన్న కూడా పవిత్రమైన క్షేత్రం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో రాములవారి కల్యాణంలో నిసిగ్గుగా బి.ఆర్ నాయుడుని చంద్రబాబు వెనకేసుకుని తిరిగారు అంతకుముందు తన మనవడి పుట్టినరోజు నాడు కూడా తిరుమల అంతా బి.ఆర్ నాయుడుని వెంట పెట్టుకుని హడావుడి చేశారు అని అన్నారు. టీటీడీ పవిత్రతను పరువు ప్రతిష్టల్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గంగపాలు చేస్తున్నారు. దారుణంగా దెబ్బతీస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడతానంటూ పత్రికలో ప్రకటన ఇస్తున్న చంద్రబాబు నాయుడు ఆచరణలో మాత్రం తానే ఆలయాని భ్రష్టు పట్టిస్తున్నారు. తన చేతులతో తానే ధర్మానికి భంగం వాటిల్లేలా చేస్తున్నారు. బి.ఆర్ నాయుడు తనను మోసం చేశాడని ఒక మహిళ అతనికి ఎలాంటి పదవులు ఇవ్వద్దని ముందుగానే చంద్రబాబుకు లేఖ రాసినప్పటికీ ఆ లేఖను పట్టించుకోకుండా బి.ఆర్ నాయుడు నియమించడం ఒక తప్పు, అలాగే మహిళతో బి.ఆర్ నాయుడు అసభ్యకరంగా ప్రవర్తించిన వీడియోలు, ఫోటోలు బయటపడిన తర్వాత కూడా మీనమేషాలు లెక్కిస్తున్నారంటే ఇంతకన్నా దుర్మార్గమైన పని మరొకటి లేదని తీవ్రంగా విమర్శించారు. ముందుగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరనికి చంద్రబాబు నాయుడుకు బి.ఆర్ నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలని భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. బి.ఆర్ నాయుడు ని వెంటనే తొలగించి తిరుమల పవిత్రతను కాపాడ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ తోకల కొండయ్య, చీమల రాజా, ఉప్పుటూరి నాగేశ్వరరావు, అప్పనబోయిన రాజేష్, రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, జిల్లా ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, రాష్ట్ర ఇంటలెక్చువల్ సెక్రటరీ రావుల గోపాల్, రాష్ట్ర కల్చరల్ వింగ్ అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, కందుకూరు నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ గేరా మనోహర్, పట్టణ ఉపాధ్యక్షులు తలపనేని గోపి, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ చనమాల కోటేశ్వరరావు, చింతలపూడి సురేష్, షేక్ రెహమాన్, షేక్ రహీం, కొచ్చర్ల మాల్యాద్రి, శ్రీరామ్ కుమారస్వామి, పెయ్యల రమణయ్య, కందుకూరు శ్రీనివాస దీక్షితులు, నెల్లూరు జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి, దగ్గు మాటి కళ్యాణ్, సుందర్ రావు, హరిబాబు, షేక్ ఆదామ్బి, వరలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఐ సుబ్బారావు సేవలు అభినందనీయం సిఐని సత్కరించిన బిజెపి నేతలు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 4**
ఇటీవల రాయవరం వద్ద అగ్నికి ఆహుతై జరిగిన ప్రైవేట్ బస్సు ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అగ్నిజ్వాలలో దూసుకెళ్లి పలువురి ప్రాణాలను కాపాడిన సందర్భంగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా మాజీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, నేషనల్ ఉమెన్ సెల్ వైస్ చైర్మన్ డాక్టర్ షేక్ షబానా బిజెపి రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి ఏలూరు రామచంద్రారెడ్డి,తన బృందంతో కలిసి ఘనంగా సత్కరిస్తూ అభినందించారు.. ప్రమాదం జరిగిన క్షణాలలోనే ఘటనా స్థలానికి చేరుకున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రయాణికుల ఆర్తనాదాలు విన్న ఆయన తనకు ఏమి జరిగినా పరవాలేదు అనుకోని భగవంతుడి వలె ప్రయాణికుల ప్రాణాలను కాపాడడం ఎంతో అభినందనీయమని షేక్ షబానా అన్నారు. లా అండ్ ఆర్డర్ ను పాటిస్తూ మానవతా దృక్పథం తో మానవసేవే మాధవ సేవగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చేసిన సేవలు మరపురానివని ఆమె గుర్తు చేశారు. ఇలాంటి ఉద్యోగి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దెల లక్ష్మీదేవి, సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ విజయ సునీతను మర్యాదపూర్వకంగా కలిసిన నందం కిషోర్



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ ఏప్రిల్ 4**
మార్కాపురం జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన విజయ సునీతను అఖిల భారత మాల సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు నందం శేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆమె కార్యాలయంలో కలసి దృశ్యాలువ,పూలమాల తో ఘనంగా సత్కరించి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు.నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాకు తొలి మహిళ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం ఈ జిల్లాకు శుభపరిణామం అని తెలిపారు.అభివృద్ధి కి నోచుకోని పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం దశాబ్దాల కాలం నుండి అనేక పోరాటాల ఫలితంగా జిల్లా ఏర్పడిందని తెలిపారు.జిల్లా అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మూల జోర్డన్,అక్కల వెంకటేశ్వర్లు, గొట్టేముక్కుల శ్రీనివాసులు,బద్దెపూడి డేవిడ్ రాజు,బళ్లాని రమణ, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.


## రంగనాయక స్వామి చెంత బండ లాగుడు పందెం

### ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**
నెమలిగుండ్ల రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలా ఉరస్కరించుకొని శనివారం బండ లాగుడు పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈపోటీలు గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. సంప్రదాయంగా నిర్వహించే ఎడ్ల బండ లాగు పోటీలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తలపాగా ధరించి మెడలో రైతు కండువా వేసుకొని ఛర్నాకోలా చేబూని ఎడ్లను అదిరించి బండపందెంను ప్రారంభించారు. ఈబండపందెం ను వేలాది మంది ఔచాహిక , ప్రోత్సవాహికులు తిలకించారు. ఈపోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. అధిక సంఖ్యలో ఎడ్ల కాండ్లు విచ్చేశాయి. ఈపోటీలు నువ్వా నేనా అనంత సాగాయి . ప్రతి తిరుణాల్లో సాంప్రదాయ బద్దంగా జరిగే ఈ ఎడ్ల బలప్రదర్శన ను నిర్వహించటం సాంప్రదాయం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడు తూ ఈ ఎడ్ల బలప్రదర్శన మన సంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఒంగోలు జాతి ఎడ్లను కాపాడుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు .ఒంగోలు జాతి ఎడ్లు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాయని ఇది మనకు గర్వకారణమన్నారు. పందెం పోటీలు ఇంత చక్కగా నిర్వహించిన గంటా క్రిష్ణ రెడ్డి అనంతరం సీనియర్ పందెం పోటీ దారుడిని శాలువా తో సన్మానించారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని పందెం పోటీలు ప్రారంభించినారు.

## కన్నులపండువుగా జల హారతి మహోత్సవం -జలహార్తిలో ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**
రాచర్ల మండలం జె. పుల్లల చెరువు సమీపంలో నలమల్ల ప్రకృతి ఒడిలో స్వయంగా వెలసిన శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన జలహారతి మహోత్సవం అర్చకస్వాములు దేదీప్యమానంగా ఘనంగా నిర్వహించారు . కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , కనిగిరి ఎమ్మెల్యే శ్రీ ఉగ్ర నరసింహారెడ్డి , ఎర్రగుండపాలెం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తో పాటు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు వీరిని దేవాలయ కార్యనిర్వహణ అధికారి, దేవస్థానం చైర్మన్, కమిటీ సభ్యులు ఆలయమర్యాదలతో సన్నాయి వాయిద్యాలు ఆల్యపురోహితుల వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభస్వాగతం పలికారు అనంతరం స్వామివారి కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారికి స్వామి వారి శేషవస్త్రం సమర్పించి పండితులు వేదాశీస్సులు అందజేసి తీర్ధ ప్రాసాదల నొసంగారు . అనంతరం నెమలి గుండం వద్ద అలంకరించిన వేదిక నుండి జల హారతిని ఆమోఘంగా నిర్వహించారు. వివిధ హారతులు ఇచ్చి గంగమ్మను ప్రసన్నురాలిని చేశారు. ఈకార్యక్రమం ఆద్యంతం భక్తులను ఆధ్యాత్మిక పారవశ్యంలో ఒల లాడించింది . వేలాదిమంది భక్తులు జలహారతి కార్యక్రమాన్ని తిలకించి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. వేలాది మంది జల హారతి కార్యక్రమాన్ని తిలకించారు . ఈ సందర్భంగా గోవిందనామ స్మరణ లతో నలమల్ల గిరులు మార్మోగి ప్రతిధ్వనించాయి. నెమలిగుండ్ల రంగడు ఇరువురు దేవేరులతో కలసి భక్తులు దర్శనమిచ్చారు .ఈ జలహారతి కార్యక్రమం వేదపండితుల మంతోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా సాగింది. భక్తులు తదితరులు,గ్రామ ప్రజలతో కలిసి ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు.

## బి ఆర్ నాయుడిని తొలగించాలని వైస్సార్సీపీ ఆధ్వర్యంలో పూజలు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 4**
పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానంను అప్రతిష్ట పాలు చేసిన టీటీడి చైర్మన్ బి ఆర్ నాయుడును తొలగించాలని, కోట్ల ప్రజల గుండెల్లో కొలువై ఉన్న ఏడుకొండల వెంకటేశ్వర స్వామి పవిత్రతను కాపాడాలని వైస్సార్సీపీ నాయకులు డిమాండ్ చేసారు. శనివారం వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, వెంకటేశ్వర స్వామి దేవస్థానంలొ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం కొలువు తీరినాక పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం అపవిత్రమైందని, దేశ వ్యాప్తంగా హిందూ మనోభావాలు పూర్తిగా దెబ్బతిన్నయని అన్నారు.తిరుపతి వెంకన్న స్వామిని రాష్ట్ర రాజకీయాలలో స్వార్థం కోసం వాడుకుంటున్నారని, స్వామి ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. దైవ భక్తి దైవ భయం లేని బి ఆర్ నాయుడిని తిరుపతి దేవస్థానము చైర్మన్ పదవి నుండి తొలగించాలని వెంకటేశ్వస్వామిని టెంకాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలొ



వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, పట్టణ అధ్యక్షులు కందూరి కాశీ విశ్వనాథ్,దోర్నాల మండలపార్టీ అధ్యక్షులు గంట వెంకట రమణారెడ్డి, పుల్లలచెరువు అధ్యక్షులు దోమకాల వెంకటేశ్వర్లు,కొప్పర్తి ఓబులరెడ్డి, ఆవులయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ అందరికి కోసం బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**
భారతీయ జనతా పార్టీ గిద్దలూరు సాయి బాబా ఫంక్షన్ హాల్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కార్య కార్యక్రమం గురించి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం 20 సం రాలు కు ఒక సారి నిర్వహించే నిరంతర ప్రక్రియ ఎస్ ఐ ఆర్ అని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనగా 2002,2004 నాటి ఓటర్ జాబితా కు అనుగుణంగా సాగుతున్న కొత్త ఓటర్ నమోదు అలాగే చనిపోయినవారి నీ తొలగించడం ప్రాంతాలు మారిన వారిని సవరించడం ఈ కార్యక్రమము ప్రధాన ఉద్దేశ్యం ఇది ఒక మతానికి,కులానికి గాని కొరకు పెట్టిన కార్య క్రమం కాదన్నారు 2002,2004 ఓటర్ జాబితాను ఆధారంగా చేసుకొని యువతరం ఓటర్ ల కు వారియొక్క కుటుంబం నివసిస్తున్న ఆధారంగా చేసుకొని కొత్త ఓటర్ నమోదు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పి శెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు రూరల్ అధ్యక్షులు కె వెంకటేశ్వర రెడ్డి, రాచర్ల మండల అధ్యక్షులు మహేష్, సుబ్రమణ్యము పాల్గొన్నారు.

## పొదిలిలో నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 4**
పొదిలిలో కరెంట్ షాక్ తగిలి మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబాన్ని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పరామర్శించారు. శుక్రవారం నాడు పొదిలిలో పెయింటింగ్ పనులు చేసుకుంటూ, ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురి అయి నాగరాజు అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి శనివారం ఉదయం నాగరాజు ఇంటికి వెళ్లి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి తోపాటు రాష్ట్ర ఆహార సలహా సంఘం సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత, తెలుగుదేశం జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవలందించిన వెంకటయ్యకు సన్మానం

### యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూ.15,000/- లు ఆర్థిక సహాయం




**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 4**
మండల కేంద్రంలోని సి ఎస్ పురం విద్యా వనరుల కేంద్రంలో 20 సంవత్సరాలపాటు క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలందించిన మేకల వెంకటయ్య రిటైర్మెంట్ ఫంక్షన్ శనివారం జరిగింది. విద్యా శాఖలో విశ్వసనీయ ఉద్యోగిగా, ఉపాధ్యాయుల మన్ననలు పొందిన వ్యక్తిగా నిలిచిన ఆయనను గుర్తిస్తూ యూటీఎఫ్ తరఫున రూ. 15,000/- ఆర్థిక సహాయాన్ని మండల విద్యాశాఖాధికారులు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు ఉపాధ్యాయులు వెంకటయ్యను శాలువా తో సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓలు జె. ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి మరియు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేకల వెంకటయ్య సేవలను కొనియాడారు విద్యా వనరుల కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులకు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు సేవాభావంతో స్పందించిన అరుదైన వ్యక్తి వెంకటయ్య అని అన్నారు వృత్తి పట్ల అంకితభావం, అందరితో సమన్వయం ఆయన ప్రత్యేకత. విద్యా వనరుల కేంద్రం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరకాలం గుర్తుండి పోతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొని రిటైరైన వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షులు కె నాగరాజు, ప్రధాన కార్యదర్శి కుండా వెంకటేశ్వర్లు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ జె వెంకట్రావు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి నాయబ్ రసూల్, జి శ్రీనివాసరాజు, జి వేమ నారాయణ, షేక్ పాదుషా, జి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈస్టర్ శుభాకాంక్షలు

## -ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**



సర్వ మానవాళి పాపం కోసం లోకరక్షకుడు క్రీస్తు గుడ్ ఫ్రైడే రోజున శిలువపై మరణించి మూడవ రోజు ఆదివారం నాడు తిరిగి ప్రాణము వచ్చి సమాది నుండి లేచిన రోజునే ఈస్టర్ పండుగను ప్రపంచ ప్రజలు జరుపుకొంటారు. ఈస్టర్ పండుగ క్రీస్తు జీవితాన్ని, శిలువపై ఆయన మరణాన్ని, సమాధి నుండి పునరుస్థానం చెందడాన్ని జ్ఞాపకం చేసుకొనే అతి ముఖ్యమైన రోజు. చేయడం క్రీస్తు త్యాగాన్ని స్మరించుకొంటూ, బోధనలను అనుసరించుచూ చర్చి సేవలు ఈస్టర్ ప్రకటన పటించడం పాత నిబంధన చదవటం కీర్తనలు పాడడం, ఈస్టర్ శుభాకాంక్షలు తెలపడంతో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుచూ నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు, ప్రజలకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయుచున్నము.

# అమరావతికి చట్టబద్ధత ప్రజా విజయం

## -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

పార్లమెంట్, రాజ్యసభల్లో అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం పొందడం ఇది ప్రజల విజయమని స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శనివారం తన నివాసంలో అమరావతి శాశ్వత రాజధాని గా చట్టబద్ధత ఏర్పడిన సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి తన సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం రాజధానిగా పార్లమెంట్లో ఆమోదం లభించినట్టు చెప్పారు. రాష్ట్ర ప్రజలకు అమరావతి ఏపీ రాజధానిగా కొనసాగుతుందన్నారు. ఉభయ సభల్లో వైసీపీ మినహా మిగిని అన్ని పార్టీలు అమరావతి రాజధానిగా ఉండాలని ఆమోదం తెలిపాయన్నారు. ఈ విషయం ప్రజలు గుర్తించాలని కోరారు. ఇకనైనా వైసీపీ అధినేత, ఎంపీలు రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని, లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడున్న 11 స్థానాలు కూడా గల్లంతవుతాయని ఆయన హెచ్చరించారు. మూడు ముక్కలాట ఆడిన వైసీపీ అధినేత జగన్ కు బుద్ధి వచ్చేలా 5 కోట్ల ఆంధ్రుల అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ప్రజలంతా అమరావతి రాజధానిగా ఉండాలని ఆశించారని, దీనికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించి ప్రజల మనోభావాలను గౌరవించిందన్నారు. ఎమ్మెల్యే వెంట కందుకూరు మండల టిడిపి మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నార్నే రోశయ్య, లింగపాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే





**తర్లుపాడు పెన్ పవర్ ఏప్రిల్ 4**

మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) పాఠశాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటిగా స్కూల్ లో వంటశాలలు సందర్శించి విద్యార్థినిలకు అందించే ఆహార మెనూ గురించి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది తో మాట్లాడుతూ విద్యార్థినిలకు శుభ్రతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో కలియ తిరుగుతూ తరగతి గదులను సందర్శించి బాలికలకు కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. బాలికలు కష్టపడి చదివి మంచి మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

# టీటీడీ ప్రతిష్టను కాపాడండి.. చైర్మన్ బి.ఆర్. నాయుడిని వెంటనే తొలగించాలి

## వైసీపీ ఇంచార్జ్ డాక్టర్. అశోక్ కుమార్ డిమాండ్ -కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు





**అద్దంకి ఆర్సి ఇన్చార్జ్ (పెన్ పవర్), ఏప్రిల్ 4**

ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది హిందువుల ఆరాధ్య దైవం, పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను మంటగలుపుతున్న టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి డిమాండ్ చేశారు. శనివారం అద్దంకి సమీపంలోని సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

**భక్తుల మనోభావాలతో చెలగాటం..:** శ్రీవారి లడ్డూ ప్రసాదంపై లేనిపోని అభాండాలు వేసి, భక్తుల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆడుకుందని ఆయన మండిపడ్డారు. దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థలే జంతువుల కొవ్వు కలవలేదని స్పష్టం చేసినా, మెట్లు కడగడం వంటి డ్రామాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూడటం దారుణమని ధ్వజమెత్తారు. ఇందాపూర్ సంస్థతో హెరిటేజ్ డైరీకి ఉన్న సంబంధాలు, వాటి వెనుక ఉన్న అక్రమాలను ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ?టీటీడీ చైర్మన్ పదవిలో ఉన్న వ్యక్తి ఒక మహిళతో అసభ్యకరంగా ఉన్న వీడియోలు బయటపడటం సిగ్గుచేటని అశోక్ కుమార్ అన్నారు. అటువంటి వ్యక్తులను పక్కన పెట్టుకుని ఒంటిమిట్ట, తిరుమల వంటి క్షేత్రాల్లో దైవానికి వస్త్రాలు సమర్పించడం హిందూ సంప్రదాయాన్ని అప్రతిష్ట పాలు చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ?గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఎస్వీబీసీ చైర్మన్పై కేవలం ఒక ఆడియో కాల్ ఆరోపణ రాగానే వెంటనే రాజీనామా చేయించారని గుర్తు చేశారు. అలాగే పల్నాడుకు చెందిన బీసీ నేత జంగా. కృష్ణమూర్తి కూడా ఆరోపణలు రాగానే రాజీనామా చేసి తన నిజాయితీ నిరూపించుకున్నారని, కానీ నేటి ప్రభుత్వం బి.ఆర్. నాయుడిని ఎందుకు వెనకేసుకొస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. బి.ఆర్. నాయుడు నైతిక బాధ్యత వహించి స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని, లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.

# భవిత విద్యార్థులకు మెరుగైన శిక్షణ

## -భవిత కేంద్రంను సందర్శించిన అధికారులు





**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 4:**

పట్టణంలోని భవిత కేంద్రాన్ని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య, ఐఈ కోఆర్డినేటర్ ప్రసాదరావులు స్థానిక ఎంఈఓలు ఎం నాగకుమార శర్మ, కె సుబ్బారెడ్డిలతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీసీ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభివృద్ధితో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. చిన్ననాటి నుంచే భవితా కేంద్రంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో వారు చురుకుగా పాల్గొనేలా చొరవ చూపాలన్నారు. పిల్లల అవసరాలను బట్టి వారికి ప్రత్యేక విద్య, ఫిజియోథెరపీ, ఉపకరణాలకు సిఫార్సు చేయాలని సూచించారు. తొలుత బండపాలెంలో ఐఈఆర్పీ కూనం ఉదయ లక్ష్మీ నిర్వహిస్తున్న హోంబేస్డ్ విద్యను వారు పరిశీలించారు. చిన్నారితో వారు ముచ్చటించారు. పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ పిల్లలతో కూర్చొని విద్యనభ్యసించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. భవిత కేంద్రం పనితీరు, రికార్డుల నిర్వహణపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కొత్తపాలెం పాఠశాలను సందర్శించి, అక్కడ శిధిలావస్థలో ఉన్న స్కూల్ భవనాలను పరిశీలించారు. అనంతరం భవిత, ఆటిజం కేంద్రాల భవన నిర్మాణాలకు స్థలాలను వారు పరిశీలించారు. అలాగే బాలుర హైస్కూల్ క్రీడామైదానంలో జరుగుతున్న వివిధ క్రీడా కోర్టుల నిర్మాణ పనులను వారు పరిశీలించారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, అక్కడ నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి ఎస్ఓ స్వాతి, కుకింగ్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయ సిబ్బందితో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్రశిక్షా ఇంజనీరింగ్ అధికారులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహ మూర్తి, దివి కోటేశ్వరరావు, సరోజినీ, ఉపాధ్యాయులు చిత్తూరు వెంకటేశ్వర్లు, కొండప నాయుడు, సీఆర్ఎంటీ ఎం.వి. రమణారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌లో ప్రతి సమస్యకు పరిష్కారం

## టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు




**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 4**

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగాల్సిన అవసరం లేదని, ప్రతి సమస్యకు ప్రజా దర్బార్ పరిష్కరిస్తుందని టీడీపీ నియోజకవర్గఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని ఆదేశించారాని, గతప్రభుత్వంలో ప్రజలు కార్యాలయాల చుట్టు తిరిగి వేశారిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి ,ఏ యం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు,వేగినాటి శ్రీనివాస్,మైనార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్. సయ్యద్ అల్లా మాలిక్, సత్తార్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం వృత్తి విద్యా కోర్సులు

## ఎంఈఓ రాజాల కొండారెడ్డి





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 4**

పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు వృత్తి విద్యా కోర్సుల ద్వారా భవిష్యత్ లో ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని ఎంఈఓ 2 రాజాల కొండారెడ్డి అన్నారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులకు వృత్తి విద్యను చేరువ చేసే లక్ష్యంతో శనివారం ఐటి, ఐటిఎస్, ట్రేడ్ ఇంటర్న్షిప్ పది రోజుల ప్రాయోగిక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం సమన్వయంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ -- 2) రాజాల కొండారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష సంస్థ ద్వారా వచ్చిన టీ షర్టు, పుస్తకాలు, టూల్ కిట్లను ఎంఈఓ రాజాల కొండారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం, వృత్తి విద్యా శిక్షణ అందించే ఒకేషనల్ ట్రైనర్ బి.వి. రాధాకృష్ణ విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగాల్లో, పరిశ్రమల్లో, ఐటి రంగంలో అవకాశాలు పొందడానికి విద్యార్థుల్లో నైపుణ్యాలు అత్యవసరం. అందుకే ప్రభుత్వం వృత్తి విద్యను పాఠశాల స్థాయిలోనే తప్పనిసరి చేస్తోందని అన్నారు ఇంటర్న్షిప్ ద్వారా విద్యార్థులు కంప్యూటర్ ప్రాథమికాలు, డిజిటల్ టూల్స్, కార్యాలయ సంబంధిత ఐటి పద్ధతులు, ప్రాజెక్ట్ ఆధారిత పనితీరును నేర్చుకుంటారని వివరించారు. ఇంటర్న్షిప్ పాల్గొనడం ద్వారా వృత్తి విద్య శిక్షణ వల్ల విద్యార్థులు చదువు పూర్తయిన వెంటనే ఉపాధి అవకాశాలను అన్వేషించగలరని, ఐటీ ఐ టి ఎస్ రంగంలో ఉన్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు భవిష్ భవిష్యత్తులో వృత్తి విద్యల ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బి.ఆర్.నాయుడుని టీటీడీ చైర్మన్ పదవి నుండి తొలగించాలి

## - మాజీ ఎమ్మెల్యే అన్నా






**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 4**

తిరుమల పవిత్రతను కాపాడాలని, వివాదాస్పద వ్యక్తి బి.ఆర్.నాయుడుని వెంటనే టీటీడీ ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ సీపీ మార్కాపురం నియోజవర్గం ఇన్చార్జి అన్నా రాంబాబు డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల పవిత్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పవిత్రమైన టీటీడీ ఛైర్మన్ పదవిలో బి.ఆర్.నాయుడు వంటి వ్యక్తులు ఉండటం వల్ల ఆలయ ప్రతిష్టకు భంగం కలిగే ప్రమాదం ఉందన్నారు. ఆయనను వెను వెంటనే ఆ పదవి నుండి తొలగించి,తిరుమల పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేశారు. స్వామివారి పవిత్రత విషయంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సిరాజ్, బొగ్గరపు శేషయ్య, కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ నెమలిగుండ్ల రంగని సేవలో 'అన్నా'దంపతులు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

రాచర్ల మండలం జె.పి.చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీనెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ అన్నా రాంబాబు - దుర్గాకుమారి దంపతులు శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. స్థానిక నాయకులు, అర్చకస్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ నెమలి గుండం పుష్కరిణిలో పవిత్ర జలాలను తలపై చల్లుకుని, తమ ఇంటి ఇలావేల్పు,తమ ఆరాధ్యదైవమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి మూల విరాట్ (స్వయంభువు)ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోర్కెలను తీర్చే రంగనాయక స్వామి వారిని,బ్రహ్మోత్సవం సమయంలో దర్శించు కోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి - దద్దాల





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 4**

వచ్చే స్థానిక సంస్థలు మరియు సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ శ్రేణులకు సూచించారు. మండల కేంద్రంలోని సి ఎస్ పురం రహిమాన్ ఫంక్షన్ హాల్లో శనివారం మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పాలగుల్ల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పంచాయితీలలో వైసీపీ సర్పంచ్ లు ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులందరూ ఐక్యత, క్రమశిక్షణ తో ముందుకు సాగుతూ కూటమి ప్రభుత్వం వైఫల్యాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని,సంక్షేమ పథకాల అమలు,ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ చేసిన సేవలను ప్రజలకు వివరించాలన్నారు. జగనన్న 2.౦ లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారన్నారు.తప్పకుండా అందరికీ మేలు జరుగుతుందని భరోసా ఇచ్చారు ఇప్పటివరకు సర్పంచులుగా పనిచేసిన వారంతా ఇకపై పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు గ్రామాల్లో నాయకులందరినీ కలుపుకొని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ముత్యాల భారతి నారాయణరెడ్డి, షేక్ ఖాదర్ బీ బుజ్జి, దుద్దేల వెంగళరావు, యనమల సుబ్బయ్య, ఊటుకూరి సుదర్శన్, బోట్ల చిరంజీవి, సన్నపురెడ్డి రుక్మిణి, ఎంబడి ప్రవీణ్, చెరుకుపల్లి రాధాకృష్ణా రెడ్డి, సూరి పోగు రాజమ్మ, షేక్ ఖాదర్ భాష, మద్రి రామయ్య, పందేళ్ళ నాగమణి, అంబాల లక్ష్మీ దేవమ్మ, చేర్లదిన్నె రాధ, ఎలకపాటి నాగేంద్ర, మొనపాటి భాను. లను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేకల శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, జిల్లా వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మితికాల గురవయ్య, బత్తుల దేవరాజ్ ,షేక్ ఖాదర్ భాషా బజ్జి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, పందిటి వెంగళరావు, టోనీ ప్రకాష్, ముడమాల నారాయణరెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, రామచంద్రారెడ్డి, డాక్టర్ షేక్ గౌస్, అంబాల శేఖర్ రెడ్డి, దుద్దుకూరి శ్రీనివాస్, బొర్రాజు రమణయ్య, పులి రామిరెడ్డి, జాజుల తిరుపాలు, మితకాల ప్రభావతి, బత్తుల రమాదేవి, తిరుపాలు, పాతర లలితమ్మ, ముడమల రాముమ్మ,కాకు సుధాకర్, మొరం మురారి, పులిమి ఆదినారాయణ,వేల్పుల లక్ష్మీనారాయణ, మేకల వీరాంజనేయులు, సూరిపోగు ఆంటోనీ,సంగిశెట్టి వాసు, మితికల వరుణ్ కుమార్ ఆటేలయ్యా, సిద్దు వెంకటరెడ్డి, అన్నేబోయిన గురు రాజా, షేక్ ఫక్రుద్దీన్, షేక్ ఖాజా, పెరుగు రమేష్, ఆశం పెదబాలిరెడ్డి, బత్తుల మాలకొండయ్య, ఎలిక నాగేశ్వరరావు, ఆశం చిన్న బాలిరెడ్డి, పద్మనాభయ్య, మిరియం బాబు చౌదరి, కుర్రా చిరంజీవి, సారే సుధాకర్ నాయుడు, ధనేంకుల శ్రీనివాసులు, ధనేంకుల వెంకటరాజు , గోగుల బాలయ్య, బక్క దేవదానం, బక్క భాగ్యరాజ్, బక్క జోసెఫ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబును కలిసిన తోట చిన్న



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 4**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టిడిపి క్లస్టర్ ఇంచార్జిల శిక్షణా తరగతులు శనివారం మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయంలో పాల్గొన్న సందర్భంగా సి ఎస్ పురం మండల క్లస్టర్ ఇంచార్జి తోట చిన్న (వెంకట్రావు) మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా తోట చిన్న మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జిలతో నిర్వహించిన చర్చల్లో పార్టీ బలోపేతంపై సీఎం చంద్రబాబు స్పష్టమైన సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించుటకు కృషి చేయాలని,పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు తప్పకుండా ఉంటుందని సూచించినట్లు తెలిపారు.

# మాలకొండ ఆదాయం రూ 8,47,056

**వలేటివారిపాలెం, పెన్ పవర్ ఏప్రిల్ 4**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 8,47,056 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆశ్రమ పాఠశాలలో 4వ వార్షికోత్సవం



**పొన్నలూరు, పెన్ పవర్ ఏప్రిల్ 4**

స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు మాధవరావు ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల నాలుగవ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పి వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని విద్య పేదరికంను దూరం చేస్తుందని, విద్యార్తులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయా లు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వి రాము, దాత కొండపి విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్ధినీ విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

# సంగరాజు మనోజ్‌ని సన్మానించిన దేవకి వెంకటేశ్వర్లు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 4**

కనిగిరి పట్టణానికి చెందిన యువకుడు సంగరాజు సాయి మనోజ్ జాతీయ బ్రాహ్మణ యువజన కార్యదర్శిగా నియమితులవ్వడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ కీలక బాధ్యతలు చేపట్టిన మనోజ్‌ను శ్రీశైలం దేవస్థాన పాలకమండలి సభ్యులు, జాతీయ వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో సాయి మనోజ్ సమాజ సేవలో మరింత చురుగ్గా పాల్గొని కనిగిరి పేరును జాతీయ వేదికలపై చాటాలని ఆకాంక్షించారు. అధ్యాత్మిక వేత్తలు మరియు ప్రముఖుల సమక్షంలో వైభవంగా ఈ సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితులు వినుపాముల రామకృష్ణ శర్మ వేదాశీర్వచనాలతో కార్యక్రమాన్ని ప్రారంభించగా, మనోజ్‌ను శాలువా కప్పి పూలమాలలతో గౌరవించారు. సాయి మనోజ్ తన పదవికి న్యాయం చేస్తూ యువతను చైతన్యపరచాలని పాల్గొన్న పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో దేవకీ సుబ్రహ్మణ్యం, గుప్తా, వాలిచర్ల అంబరీష్, గణపవరపు రవి తదితర ప్రముఖులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరం సేవా కార్యక్రమాల్లో ఉండే సాయి మనోజ్‌కు ఈ గౌరవం దక్కడం పట్ల పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పండిట్ దీన్ దయాళ్ గిద్దలూరు ప్రశిక్షణ మహా అభయాన్ -బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా పార్టీ ల ఆదేశాల మేరకు గిద్దలూరు రూరల్ ప్రశిక్షణ కార్యక్రమము గిద్దలూరు పట్టణ సాయి బాబా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు జిల్లా ప్రశిక్షణ మహా అభయాన్ కన్వీనర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ ముఖ్య అతిథిగా రూరల్ మండల అధ్యక్షులు కె తిరుపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు, జిల్లా ఓ బి సి మోర్చా కార్య వర్గ సభ్యులు ఎన్ వీర చక్రము, సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్,మాజీ జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, మాజీ గిద్దలూరు అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, రాచర్ల మండల అధ్యక్షులు మహేష్, కె చంద్ర మోహన్,సుబ్రమణ్యం, మునగనూరి రామక్రిష్ణ, మీనిగా ధనలక్ష్మి, రాజశేఖర్,వీరాంజనేయులు, నాగేంద్ర పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ ప్రతి పార్టీ నాయకుడు పార్టీ అభివృద్ధికి, పార్టీ విస్తరణకు, ప్రజలకు కేంద్రం అందిస్తున్న పథకాలను తెలియ చేయడం పార్టీ ఓటు బ్యాంకు పెంచడానికి, పార్టీ నాయకులు సోషియల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలని, మండల కమిటీ లు, బూత్ కమిటీ లు. శక్తి కేంద్రాల నియామకం పూర్తి చేయాలని కోరారు.

# నెమలిగుండ్ల రంగడిని దర్శించుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల







**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 4**

నెమలిగుండ్ల రంగనాయక స్వామిని బ్రహోత్సవాల సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి దర్శించుకుని మ్రొక్కులు చెల్లించుకున్నారు. కందుల ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి కొండపైకి తీసుకెళ్లి స్వామికి ప్రత్యేక పూజలు నిర్మావహింపచేసి, స్వామి శేషవస్త్రం బహు కరించి తీర్ధప్రసాదాల నొసంగి వేదాశీస్సులు అందజేశారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్వయంగా స్వాగతం పలికి ఆలయవిశిష్టతను వివరించారు. అంతకు మునుపు కందుల నెమలిగుండంలో కాళ్ళు కడుక్కుని తలపై పవిత్రజలాలను చల్లుకున్నారు. స్వామి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకుని పునీతులయ్యారు. బ్రహోత్సవాలు వైభవంగా నిర్వహించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని అభినందించారు. ఈసందర్బంగా నిర్వహించిన రంగస్వామి అగ్గి సేవను తిలకించి కందుల అబ్బురపడ్డారు. సేవకులు అగ్గి కాగడాను ముద్దాడటం , వస్త్రం పై ఉంచటం , తదితర సేవలు ఆశ్చర్య చకితులను చేశాయి. లక్షమ్మ వనంలో రంగాన్ని దేవేరి లక్ష్మమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# విశాఖలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్ ఆవిర్భావం

**బ్రాహ్మణుల సంక్షేమ అభివృద్ధి సామాజిక భద్రత లక్ష్యం**

**ట్రస్ట్ చైర్మన్ వడ్డాది ఉదయకుమార్ ప్రకటన**

**విశాఖపట్నం, పెన్ పవర్ ఏప్రిల్ 4**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బ్రాహ్మణుల ఎదుర్కొన్న సమస్యలు వాటి పరిష్కారం, ప్రభుత్వ పథకాలు అందజే యడంలో సహకరించడం, దేవాలయాల్లో అర్చక, పురోహితులు సమస్య ఎదుర్కొంటున్న వారికి మోరల్ సపోర్ట్ ఇవ్వడం, ట్రస్టు సభ్యులకు సామాజిక భద్రత కల్పించడం, బ్రాహ్మణుల సంఘటితం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పనతో విశాఖలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్ ఆవిర్భావం జరిగిందని ట్రస్ట్ చైర్మన్ వడ్డాది ఉదయకుమార్ శనివారం మీడియాకు తెలియజేశారు.ట్రస్ట్ లోగో ఆవిష్కరణ, ట్రస్ట్ విధివిధానాలు త్వరలోనే బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రకటించబడును.బ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి, సామాజిక భద్రత ట్రస్ట్ లక్ష్యంగా పేర్కొన్నారు. బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రతి ఒక్కరు ట్రస్టులో సభ్యులుగాచేరాలని ఉదయకుమార్ విజ్ఞప్తి చేశారు.పూర్తి వివరాలకు సంప్రదించండి.వడ్డాది ఉదయకుమార్, ట్రస్ట్ చైర్మన్,సుజాతనగర్, విశాఖపట్నం, 8008129309.

# తిరుమల పవిత్రతకు భంగం కలగనీయొద్దు

**బి.ఆర్. నాయుడును తొలగించాలని వైసీపీ డిమాండ్**

**విశాఖపట్నం సిటీ, పెన్ పవర్ ఏప్రిల్ 4**

ఈరోజు విశాఖ కూడలి లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తిరుమల పవిత్రతను కాపాడే దిశగా బి.ఆర్. నాయుడును తక్షణమే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో, విశాఖ తూర్పు నియోజకవర్గ కార్యాలయం సమీపంలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు పరిశీలకులు, జిల్లా కమిటీ సభ్యులు, అలాగే రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, వార్డు స్థాయి అనుబంధ విభాగాల ప్రతినిధులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్న వారిలో విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు తూర్పు నియోజకవర్గ పరిశీలకురాలు పేడాడ రమణికుమారి తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్

ఆదివారం 5 ఏప్రిల్ 2026

# ఇంపాక్ట్‌గా వచ్చి ఇరగదీసిన రిజ్వీ.. ముంబైపై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో జరుగుతున్న పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచులో ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన సమీర్ రిజ్వీ (90 పరుగులు) మరోసారి అసలైన పైసా వసూల్ పర్ఫార్మెన్స్ అంటే ఏంటో చూయించాడు. టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ మొదట ఫీల్డింగ్ తీసుకున్నాడు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ జట్టు 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. ముంబై బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ (51) హాఫ్ సెంచరీ చేయగా, రోహిత్ (35), నమన్ ధీర్ (28) అద్భుతమైన బ్యాటింగ్ తో కీలక పాత్ర పోషించారు. అనంతరం 163 పరుగుల లక్ష ఛేదనకు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఆదిలోనే బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ మరోసారి ఘోరంగా విఫలం కాగా.. ఆ తర్వాత బ్యాటింగ్ కి వచ్చిన నితీష్ రాణా (0) రనౌట్ అయ్యాడు. దీంతో కేవలం 7 పరుగులకే ఢిల్లీ కీలకమైన రెండు వికెట్లను నష్టపోయింది. ఓపెనర్ పతుమ్ నిస్సంకతో కలిసి ఇంపాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ 66 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అనంతరం మిచెల్ శాంట్నర్ బౌలింగ్ లో నిస్సంక (30 బంతుల్లో 6 ఫోర్లు ఒక సిక్సుతో 44 పరుగులు) కొట్టిన బంతి నేరుగా మయాంక్ మార్కండే చేతిలో పడటంతో పెవిలియన్ కి వెళ్లిపోయాడు.

ఇక ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన రిజ్వీ మరోసారి

తన ఇంపాక్ట్ చూపించాడు. తనదైన ట్రేడ్ మార్క్ షాట్స్ తో కష్టాల్లో ఉన్న జట్టుని సమీర్ ( 51 బంతుల్లో 7 ఫోర్లు 7 సిక్సులతో 90 పరుగులు) అర్ధ శతకంతో మ్యాచుని విజయ తీరాలకు చేర్చగా.. చివర్లో డేవిడ్ మిల్లర్ (21*), ట్రిస్టన్ స్టబ్స్(3*) మరో 18.1 ఓవర్లలోనే మ్యాచ్ ని కంప్లీట్ చేసేశారు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇక, ముంబై ఇండియన్స్ బౌలర్లలో మిచెల్ శాంటర్న్, దీపక్ చాహర్, కార్బిన్ బాష్ తలో వికెట్ పడగొట్టారు.

# టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న రాజస్థాన్.. కెప్టెన్‌నే మార్చేసిన గుజరాత్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో భాగంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతున్న కీలక పోరులో రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచింది. రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ తీసుకున్నాడు. ఈ మైదానంలో స్కోరును డిఫెండ్ చేయడం సులభమని భావించిన పరాగ్ ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. మరోవైపు గుజరాత్ టైటాన్స్ (GT) జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కండరాల నొప్పితో (Muscle Spasm) ఈ మ్యాచ్‌కు దూరం అయ్యాడు. అతని స్థానంలో స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ జట్టు పగ్గాలను చేపట్టాడు. రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. ముందుగా బ్యాటింగ్ చేయడం తమకు సరైన నిర్ణయం.. పిచ్ పరిస్థితులకు అనుగుణంగా ఆడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సుమారు 210 పరుగుల భారీ స్కోరు సాధించి, దానిని డిఫెండ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. జట్టు అన్ని పరిస్థితుల్లో ఆడగలిగే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు. ఇక తుది జట్టులో రెండు మార్పులు చేశాం.. బ్రిజేష్ స్థానంలో తుషార్ దేశ్‌పాండే చోటు దక్కించుకున్నాడు. అలాగే రవి బిష్ణోయ్ స్థానంలో శుభమ్ దూబే జట్టులోకి వచ్చాడని పేర్కొన్నాడు. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ రషీద్ ఖాన్ మాట్లాడుతూ.. తాము టాస్ గెలిచి ఉంటే ముందుగా బౌలింగ్ చేయాలని అనుకున్నాం.. శుభ్‌మన్ గిల్‌కు కండరాల సమస్యతో ఈ మ్యాచ్ ఆడటం లేదు.. త్వరలోనే తిరిగి జట్టులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం.. కొత్త ఆటగాడు కేకే తన తొలి మ్యాచ్ ఆడుతున్నాడు.. అతని ప్రదర్శనను చూడటానికి ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. గత మ్యాచ్‌లోనూ జట్టు మంచి క్రికెట్ ఆడిందని, ఈ మ్యాచ్‌లో 100 శాతం సామర్థ్యంతో ఆడాల్సిన అవసరం ఉందని తెలిపాడు.

**తుది జట్లు:**

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్(wk), రియాన్ పరాగ్(c), షిమ్రాన్ హెట్మెయర్, డోనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ

గుజరాత్ టైటాన్స్: కుమార్ కుషాగ్రా, సాయి సుదర్శన్, జోస్ బట్లర్(wk), గ్లెన్ ఫిలిప్స్, వాషింగ్టన్ సుందర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్(c), కగిసో రబడ, అశోక్ శర్మ, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ

# ధోనీ రికార్డ్ బ్రేక్ చేసిన హిట్ మ్యాన్.. ఆరెంజ్ క్యాప్‌ని కైవసం చేసుకున్న రోహిత్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 ప్రారంభం నుంచే రోహిత్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో కేవలం 38 బంతుల్లో 78 రన్స్ చేయగా.. ఈరోజు (2026, ఏప్రిల్ 4న) ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ 26 బంతుల్లో 35 పరుగులు చేసి మొత్తం 113 పరుగులతో అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్ల జాబితాలో నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ ప్లేయర్ కూపర్ కునోలీ 108 పరుగులతో సెకండ్ ప్లేస్ లో కొనసాగుతున్నాడు. కాగా ఐపీఎల్ చరిత్రలో ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల లిస్టులో రోహిత్ ఇప్పుడు కొత్త రికార్డు సృష్టించాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై హిట్ మ్యాన్ ఇప్పటి వరకు 51 సిక్సర్లు కొట్టాడు. దీంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై 50 సిక్సులు కొట్టిన మహేంద్ర సింగ్ ధోనీ పేరు ఉన్న రికార్డుని రోహిత్ బ్రేక్ చేసినట్లు అయింది. అలాగే విరాట్ కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై 48 సిక్సర్లతో ఈ జాబితాలో ఇంకా వెనకబడి ఉన్నాడు.

**ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సిక్సర్లు:**

క్రిస్ గేల్ (పంజాబ్‌పై): 61
క్రిస్ గేల్ (కేకేఆర్ పై): 54
రోహిత్ శర్మ (ఢిల్లీపై): 51
ధోనీ ( ఆర్సీబీపై): 50
విరాట్ కోహ్లీ (సీఎస్కేపైపై): 48

కేవలం రన్స్ చేయడమే కాకుండా, రోహిత్ శర్మ సుమారు 176కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం ఫ్యాన్స్ ని అలరిస్తోంది. ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు భరోసా కల్పిస్తున్నాడు. ముఖ్యంగా పుల్ షాట్లు, లాంగ్ ఆన్ దిశగా కొట్టే సిక్సులతో వాంఖడే స్టేడియంలో హోరెత్తించాడు. ఈ సీజన్‌లో రోహిత్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే మరిన్ని రికార్డులు బ్రేక్ కావడం ఖాయమని క్రీడా పండితులు పేర్కొంటున్నారు. మరోవైపు కింగ్ కోహ్లీ కూడా అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తున్నాడు, రోహిత్ నెలకొల్పిన ఈ సిక్సర్ల రికార్డును అందుకోవడం కోహ్లీకి ఇప్పుడు సవాల్‌గా మారింది. హిట్ మ్యాన్ బ్యాటింగ్‌లో దూకుడుతో ముంబై జట్టుకు అదనపు బలాన్ని అందిస్తోంది. ఐపీఎల్ 2026లో ఆరెంజ్ క్యాప్ రేసులో రోహిత్, కోహ్లీ మధ్య పోటీ రాబోయే రోజుల్లో మరింత ఇంట్రెస్టింగ్ గా మారనుంది.

# ఇప్పటివరకూ శ్రీరాముడి పాత్రలో నటించిన స్టార్ల జాబితా

భారతీయ సినిమా- బుల్లితెర రంగాల్లో శ్రీరాముడి పాత్రకు ఉన్న ప్రాముఖ్యత అపారం. వెండితెరపై లేదా బుల్లితెరపై రామాయణ గాథను ఆవిష్కరించిన ప్రతిసారీ ప్రేక్షకులు ఆ పాత్రలను దైవ సమానంగా ఆరాధించారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుండి బాలీవుడ్ వరకు... బ్లాక్ అండ్ వైట్ కాలం నుండి నేటి విజువల్ వండర్స్ కాలం వరకు చాలా మంది స్టార్లు రాముడి పాత్రలో మెప్పించారు. ముఖ్యంగా





టాలీవుడ్‌లో ఎన్.టి. రామారావు ఈ పాత్రకు ఒక సంపూర్ణ అర్థాన్ని ఆపాదించారని చెప్పొచ్చు. లవకుశ, సంపూర్ణ రామాయణం వంటి చిత్రాలలో శ్రీరాముడి పాత్రతో తారకరాముడు లక్షలాది మంది హృదయాల్లో నిలిచిపోయారు. టాలీవుడ్ స్టార్ హీరోలు పౌరాణిక పాత్రలపై ఎప్పుడూ మక్కువ చూపేవారు. సీనియర్ ఎన్టీఆర్ తర్వాత అక్కినేని నాగేశ్వరరావు -శ్రీ రామ జననం- (1944) లో, శోభన్ బాబు -సంపూర్ణ రామాయణం- (1971)(బాపు దర్శకుడు) లో రాముడిగా నటించి తమదైన ముద్ర వేశారు. నందమూరి వారసుల్లో బాలకృష్ణ -శ్రీ రామ రాజ్యం- (2011) చిత్రంతో తండ్రికి తగ్గ తనయుడిగా మెప్పించగా... జూనియర్ ఎన్టీఆర్ -బాల రామాయణం- (1997) లో బాల రాముడిగా నటించి జాతీయ అవార్డును సైతం గెలుచుకున్నారు. సుమన్, ప్రభాస్ వంటి వారు కూడా విభిన్నమైన శైలిలో ఈ పాత్రను పోషించి మెప్పించారు. బుల్లితెర విషయానికి వస్తే.. 1987లో రామానంద్ సాగర్ రూపొందించిన -రామాయణ్- ఒక చరిత్రను సృష్టించింది. ఇందులో రాముడిగా నటించిన అరుణ్ గోవిల్ పై ప్రజలు ఎంతటి భక్తిభావం ప్రదర్శించారంటే.. ఆయనను నిజమైన రాముడిగానే భావించి పూజించేవారు. ఆ తర్వాత గుర్మీత్ చౌదరి (2008 రామాయణ్), ఆశిష్ శర్మ (సియా కే రామ్) .. సోనీ టీవీలో టెలికాస్ట్ అయిన -శ్రీమద్ రామాయణ్-లో సుజయ్ రేవూ రాముడి పాత్రలో నేటి తరం ప్రేక్షకులను అలరించారు. ఈ సీరియళ్లు హిందీతో పాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ డబ్ అయ్యి దేశవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్నాయి. సినిమాల్లో కూడా బాలీవుడ్ హీరోలు ఈ పాత్రను పోషించేందుకు ఆసక్తి చూపారు. 1997లో వచ్చిన -లవ్ కుష్- చిత్రంలో అగ్ర నటుడు జితేంద్ర శ్రీరాముడిగా కనిపించి ఆకట్టుకున్నారు. జెన్ జెడ్ కాలంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ -ఆదిపురుష్- (2023) లో రాఘవ పాత్రలో ఆధునిక సాంకేతికతతో కూడిన రాముడిని పరిచయం చేశారు. హరనాథ్, కాంతారావు, శ్రీకాంత్ వంటి ఇతర తెలుగు నటులు కూడా పలు చిత్రాల్లో అతిథి లేదా ప్రధాన పాత్రల్లో రాముడిగా కనిపించి రామాయణ గాథను సజీవంగా ఉంచడంలో తమ వంతు కృషి చేశారు. ప్రస్తుతం భారతీయ సినిమా రంగం నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న -రామాయణ- చిత్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇందులో బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ , మేకింగ్ వివరాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. గతంలో వచ్చిన అన్ని వెర్షన్ల కంటే ఇది అత్యంత భారీ వ్యూహం తో సాంకేతిక మాయాజాలంతో బరిలోకి దిగుతుండటంతో.. రణబీర్ ఈ పాత్రలో ఎలా కనిపిస్తారనే ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది దీపావళికి పార్ట్ 1, వచ్చే ఏడాది దీపావళికి పార్ట్ 2 విడుదల కానున్నాయి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com